సూర్య 18వ వసంతంలోకి ...
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...


APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

సంపుటి 18 | సంచిక 146
మంగళవారం | 18 మార్చి 2025 | విజయవాడ | పేజీలు 8+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, ఫాల్గుణమాసం బహుళ. చవితి రా.7.02, స్వాతి మ.3.16, వర్జ్యం రా.9.26 నుంచి 11.12 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.41 నుంచి 9.298 వరకు తిరిగి రా.10.58 నుంచి 11.47 వరకు


2 లో

## ప్రతి నియోజవర్గానికీ
# విజన్ డాక్యుమెంట్

- ఎమ్మెల్యే చైర్మన్‌గా అభివృద్ధి ప్రణాళికల అమలు
- స్పెషల్ ఆఫీసర్‌గా జిల్లా స్థాయి అధికారి నియామకం
- పైలట్ ప్రాజెక్టుగా 4 నియోజకవర్గాలకు విజన్ సిద్ధం త్వరలో మిగిలిన వాటికి రూపకల్పన
- త్రిభాషా సూత్రంపై రాద్ధాంతం వద్దని హితవు
- శాసనసభలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజెంటేషన్


*స్వర్ణాంధ్ర విజన్ - 2047 సాధనలో భాగంగా నియోజకవర్గ స్థాయిలో ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, వాటిని అమలు చేసి నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యేలు సంకల్పం తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. పైలెట్ ప్రాజెక్టుగా ముందు కుప్పం, పిఠాపురం, మంగళగిరి, ఉరవకొండ నియోజకవర్గాలకు విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేసినట్టు చెప్పారు. సోమవారం జరిగిన శాసనసభ సమావేశంలో జరిగిన లఘు చర్చలో స్వర్ణాంధ్ర విజన్-2047లో భాగంగా రూపొందించిన నియోజకవర్గాల-2047 విజన్ డాక్యుమెంట్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించి, ప్రజెంటేషన్ ఇచ్చారు. నియోజకవర్గ విజన్ డాక్యుమెంట్‌ను సఫలీకృతం చేసుకునేందుకు ఎమ్మెల్యేలకు అవకాశం కల్పిస్తున్నామని, దీనికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని తెలిపారు. మండల, మున్సిపాలిటీ విజన్ యాక్షన్ ప్లాన్‌ను గ్రామ, వార్డు సచివాలయం యూనిట్‌గా తీసుకుని అమలయ్యేలా చూస్తామన్నారు.*

## బీసీలకు 42 శాతం
# రిజర్వేషన్లు ఇస్తాం

- బీసీ రిజర్వేషన్ బిల్లుకు అన్ని పార్టీలు మద్దతు ఇవ్వాలి
- మోడీ అపాయింట్‌మెంట్ ఇప్పించేందుకు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కృషి చేయాలి
- టీఆర్ఎస్ నేత సైతం మాతో కలిసి రావాలి
- ఈ బిల్లు పెట్టడం కోసం కోసం ప్రధాన పార్టీలు లోక్‌సభలో పోరాటం చేయాలి
- అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ బిల్లుపై సీఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు

*రాజీవ్ యువ వికాసం పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అసెంబ్లీ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, పలువురు పార్టీ నేతలతో కలిసి ఈ పథకాన్ని సీఎం ప్రారంభించారు. సీఎం మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటైన తొలి ఏడాదిలోనే 54 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని సీఎం అన్నారు. తొలి ఏడాదిలోనే ఇంత భారీ సంఖ్యలో ఉద్యోగాలు ఇచ్చిన రాష్ట్రం మరొకటి లేదన్నారు. రాష్ట్రంలో 50లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 43 లక్షల కుటుంబాలకు రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామన్నారు. త్వరలోనే స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్న 65 లక్షల మంది మహిళలకు 1.20 కోట్ల నాణ్యమైన చీరలు పంపిణీ చేయనున్నట్లు సీఎం వెల్లడించారు. రాష్ట్రంలోని ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.*


3 లో


సూర్య వెబ్‌సైట్


సూర్య ఈ - పేపర్

## వైసీపీవి అన్నీ
# అవాస్తవాలే

- సభా సమావేశాల నుంచి నేడు వైసీపీ సభ్యుల వాకౌట్
- బయట ఉన్న వైసీపీ సభ్యులను మార్షల్స్ సాయంతో లోపలికి తీసుకురావాలన్న లోకేశ్
- చైర్మన్‌కు ఆ అధికారం ఉందని వెల్లడి


2 లో

# మా బంధం బలీయం

**న్యూజిలాండ్ - భారత ప్రధానుల సంయుక్త ప్రకటన**

- రైసినా డైలాగ్ ఎడిషన్ 10కి ముఖ్య అతిథిగా కివీస్ ప్రధాని లక్సన్
- ద్వైపాక్షిక సంబంధాలు వివిధ రంగాలపై ఇరుదేశాలూ లోతైన చర్చలు
- హిందూ మహాసముద్రంలో సముద్ర భద్రత కోసం కంబైన్డ్ టాస్క్ ఫోర్స్
- ద్వైపాక్షిక వాణిజ్యం మరియు పెట్టుబడుల సామర్థ్యం పెంపుకు ఆస్కారం

భారత్-చైనాల మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఉండాలని కోరుకుంటున్నట్లు ప్రధాని మోదీ చెప్పడంపై అగ్రరాజ్యం చైనా స్పందించింది. మోదీ సానుకూల వ్యాఖ్యలు అభినందనీయమని, పరస్పర సహకారం ఇరుదేశాల విజయానికి దోహదపడుతుందని పేర్కొంది.


6 లో


## అబద్ధాల పునాదుల మీద
# ప్రభుత్వాన్ని నడపలేం

- రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- తొలి ఏడాదిలోనే 54 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ
- 50 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్
- స్వయం సహాయక సంఘాల సభ్యులకు 1.20 కోట్ల నాణ్యమైన చీరలు పంపిణీ
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందేందుకు కలిసి రావాలని అన్ని రాజకీయ పార్టీలకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు. ఆ క్రమంలో ప్రధాని మోదీ అపాయింట్‌మెంట్ ఇప్పించాలని కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే మాజీ సీఎం, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్‌కు సైతం తమతో కలిసి రావాలన్నారు.


3 లో

## అంతా ఇంతే!




బాంబుల్లాంటి మాటలతో ఒప్పించారా సార్

## మోడీ సానుకూల వ్యాఖ్యలు
# అభినందనీయం



- భారత్-చైనా సంబంధాలపై పరస్పర సహకారం
- ఇరుదేశాల విజయానికి దోహదపడుతుందం ఖాయం
- చైనా విదేశాంగశాఖ అధికార ప్రతినిధి మావో నింగ్

వివరాలు-6లో

## ఉపాధి హామీలో
# భారీ అవినీతి

- రూ.250 కోట్లకు పైగానే దుర్వినియోగం
- 564 మండలాల్లో ఉపాధి పనులపై సోషల్ ఆడిట్
- రూ.75 లక్షల పైచిలుకు నిధులు రికవరీ
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాన్



వివరాలు-6లో

## పోసాని కృష్ణమురళికి
# మరో షాక్


2 లో

## ఫోటోగ్రఫీలో తెలంగాణ, త్రిపుర రాష్ట్రాలకు గొప్ప చరిత్ర ఉంది


3 లో

## గత ప్రభుత్వం హయాంలో
# అసంపూర్తిగా పిహెచ్‌సిలు


2 లో

- ఆర్భాటంగా నాడు-నేడు కార్యక్రమాన్ని చేపట్టారే తప్ప ప్రయోజనం శూన్యం
- కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించనందున నిలిచిపోయిన పిహెచ్‌సిల నిర్మాణాలు
- అసెంబ్లీలో వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

సూర్య
విజయవాడ
మంగళవారం
18 మార్చి 2025

# ఫోటోగ్రఫీలో తెలంగాణ, త్రిపుర రాష్ట్రాలకు గొప్ప చరిత్ర ఉంది -గవర్నర్ జిష్ణు దేవ్



## -గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

హైదరాబాద్: ఫోటోగ్రఫీలో తెలంగాణ, త్రిపుర రాష్ట్రాలకు గొప్ప చరిత్ర ఉందని, ఆ రోజుల్లో దేశంలో ప్రప్రథమంగా ప్రైవేట్ గా ఫోటో కెమెరాలు కొనుగోలు చేసిన ఘనత హైదరాబాద్, త్రిపుర సంస్థానాలకే దక్కిందని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. సోమవారం నాడు బషీర్ బాగ్ లోని సురవరం ప్రతాప్ రెడ్డి ఆడిటోరియంలో, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) అనుబంధ సంఘమైన తెలంగాణ స్టేట్ ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ నిర్వహించిన ఉత్తమ ఫోటో జర్నలిస్టులకు అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.
వెయ్యి మాటల కన్నా ఒక్క ఫోటో ఎంతో గొప్పదన్నారు.
పత్రికల్లో ఎన్నో వార్తలు ప్రచురితమైనా పాఠకుల దృష్టిని ఆకర్షించేది ఫోటోలు మాత్రమేనని జిష్ణు దేవ్ వర్మ స్పష్టం చేశారు.
చరిత్రలో రికార్డుగా ఉండి పోయేది ఫోటోలే అన్నారు.
ప్రస్తుతం సోషల్ మీడియా ప్రభావంతో పత్రికలకు ఆదరణ తగ్గి పోతుందని చర్చ జరుగుతుందని, కానీ ఇది తాత్కాలికం మాత్రమేనని, భవిష్యత్తు పత్రికలకే ఉంటుందని ఆయన తెలిపారు.
ఇంకా ఈ కార్యక్రమంలో ఐజేయు స్టీరింగ్ కమిటీ సభ్యులు దేవులపల్లి అమర్, రాష్ట్ర టూరిజం అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, టీయూడబ్ల్యుజె రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి కె.రాంనారాయణ, ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి గంగాధర్, కె.ఎన్.హరిహోతిదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలకు

# శ్రీవారి దర్శనం

**మార్చి 24 నుండి అమలు**



తిరుమల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలకు శ్రీవారి దర్శనాన్ని టిటిడి కల్పించనుంది. ఈ విధానం మార్చి 24 నుండి అమల్లోకి రానుంది. ఇందులో భాగంగా వీఐపీ బ్రేక్ దర్శనాలకు సంబంధించి తెలంగాణ ప్రజా ప్రతినిధుల నుండి సిఫార్సు లేఖలను ఆది, సోమ, వారాల్లో మాత్రమే స్వీకరించడం జరుగుతుంది. (సోమ, మంగళవారం దర్శనాలకు గాను) అదేవిధంగా రూ. 300 దర్శనం టికెట్లకు సంబంధించి సిఫార్సు లేఖలను బుధ, గురు వారాలలో మాత్రమే స్వీకరించడం జరుగుతుందని (ఏ రోజు కా రోజు దర్శనం) తెలియజేయడమైనది. (ఒకరికి ఒక సిఫార్సు లేఖను మాత్రమే 06 మందికి మించకుండా స్వీకరించడం జరుగుతుంది). ఇప్పటివరకు సోమవారం విఐపి బ్రేక్ దర్శనానికి గాను ఆదివారం ఆంధ్ర ప్రజా ప్రతినిధుల నుండి స్వీకరిస్తున్న సిఫార్సు లేఖలు ఇకపై శనివారం నాడు (ఆదివారం దర్శనం కొరకు) స్వీకరించబడతాయి. తిరుమలలో అందుబాటులో ఉన్న వసతి సౌకర్యాలను, ఇతర భక్తుల దర్శన సమయాలను దృష్టిలో ఉంచుకుని సుదీర్ఘంగా చర్చించిన అన్ని అంశాలను పరిగణలోకి తీసుకున్న అనంతరం టిటిడి ఈ మేరకు నిర్ణయించింది.

ఎస్సీ ఎస్టీ నిరుద్యోగులకు

# అద్భుత అవకాశం

**తెలంగాణ ప్రభుత్వ బంపర్ ఆఫర్..**
**అప్లై చేసుకుంటే 4 లక్షలు**




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువత కోసం ఓ అద్భుతమైన పథకం తీసుకువచ్చింది. ఈ పథకం కింద 5 లక్షల మందికి రూ. 6 వేల కోట్ల రాయితీ రుణాలు మంజూరు చేయనుంది. తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగులకు శుభవార్త చెప్పింది. సెల్ఫ్ ఎంప్లాయ్మెంట్ స్కీమ్ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. రాజీవ్ యువ వికాసమ్ స్కీమ్ కింద అర్హులైన వారికి 4 లక్షల రూపాయలు ఇవ్వనుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన వారు ఈ స్కీమ్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ఆన్లైన్ ద్వారా మార్చి 17 నుంచి ఏప్రిల్ 5 వరకు దరఖాస్తులు స్వీకరించనుంది. లోన్ అమౌంట్ను బట్టి 60 నుంచి 80 శాతం వరకు సబ్సీడీ వస్తుంది. ఈ స్కీమ్ ద్వారా తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన 5 లక్షల మంది నిరుద్యోగులు లబ్ధిపొందనున్నారు. ఈ స్కీమ్ కోసం ఎలా దరఖాస్తు చేసుకోవాలి? దరఖాస్తు చేసుకోవడానికి ఏఏ డాక్యుమెంట్లు కావాలి?.. సబ్సీడీ గురించి పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.

తర్వాత మొబైల్ నెంబర్, ఈమెయిల్ అడ్రస్ ఉపయోగించి అకౌంట్ క్రియేట్ చేసుకోవాలి. మీ వ్యక్తిగత, చదువు, ఉపాధికి సంబంధించిన వివరాలను అందించాలి. అనంతరం అవసరమైన డాక్యుమెంట్లను అప్లోడ్ చేయాలి. ఈ ప్రాసెస్ పూర్తవగానే.. అది రివ్యూలోకి వెళుతుంది. రివ్యూ పూర్తయి..మీరు అర్హులని తేలితే ఏప్రిల్ 5వ తేదీలోగా మీ దరఖాస్తు ఫైనలైజ్ అవుతుంది. మరింత సమాచారం కోసం జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారికి కాల్ చేసి కొనుక్కోవచ్చు. హెల్ప్లైన్ నెంబర్ 040-12345678కి ఫోన్ చేయవచ్చు.

**ఏ డాక్యుమెంట్లు కావాలి..** 1) ఆధార్ కార్డు 2) తెలంగాణ డొమిసిల్ సర్టిఫికేట్ 3) క్యాస్ట్, ఇన్కమ్ సర్టిఫికేట్స్ 4) బ్యాంకు అకౌంట్ వివరాలు 5) రేషన్ కార్డు 6) ఎంప్లమ్మెంట్ ఎక్స్చేంజ్ రిజిస్ట్రేషన్

**లోన్ సబ్సీడీ వివరాలు..** రాజీవ్ యువ వికాసమ్ స్కీమ్ కింద లోన్ తీసుకున్న వారికి సబ్సీడీ కూడా వస్తుంది. తీసుకున్న అమౌంట్ను బట్టి సబ్సీడీ పర్సెంటేజ్ ఉంటుంది. 60 శాతం నుంచి 80 శాతం వరకు సబ్సీడీ వస్తుంది. మీరు లక్ష రూపాయల లోపు తీసుకుంటే 80 శాతం సబ్సీడీ పోతుంది. మిగిలిన అమౌంట్ మీరు కట్టుకోవాలి. లక్ష నుంచి రెండు లక్షల వరకు లోన్ తీసుకుంటే.. 70 శాతం సబ్సీడీ వస్తుంది. మిగిలిన 30 శాతం మీరే కట్టు కోవాలి. నాలుగు లక్షల వరకు లోన తీసుకుంటే 60 శాతం సబ్సీడీ వస్తుంది. మిగిలిన 40 శాతం మీరే కట్టుకోవాలి. ఉదాహరణకు మీరు ఈ స్కీమ్ కింద 3 లక్షలు లోన్ తీసుకుంటే ప్రభుత్వం 1.8 లక్షలు సబ్సీడీ కింద తీసేస్తుంది. మిగిలిన 1.2 లక్షలు మీరు కట్టుకోవాలని సూచించారు.

# అబద్ధాల పునాదుల మీద ప్రభుత్వాన్ని నడపలేం

- 'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- తొలి ఏడాదిలోనే 54 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ
- 50లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్
- 43 లక్షల కుటుంబాలకు రూ.500కే గ్యాస్ సిలిండర్
- స్వయం సహాయక సంఘాల సభ్యులకు 1.20 కోట్ల నాణ్యమైన చీరలు పంపిణీ

హైదరాబాద్: 'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అసెంబ్లీ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, పీసీసీ అధ్యక్షుడు మహేశ్కుమార్ గౌడ్, పలువురు పార్టీ నేతలతో కలిసి ఈ పథకాన్ని సీఎం ప్రారంభించారు.
సీఎం మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటైన తొలి ఏడాదిలోనే 54 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని సీఎం అన్నారు. తొలి ఏడాదిలోనే ఇంత భారీ సంఖ్యలో ఉద్యోగాలు ఇచ్చిన రాష్ట్రం మరొకటి లేదన్నారు. రాష్ట్రంలో 50లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 43 లక్షల కుటుంబాలకు రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామన్నారు. త్వరలోనే స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్న 65 లక్షల మంది మహిళలకు 1.20 కోట్ల నాణ్యమైన చీరలు పంపిణీ చేయనున్నట్లు సీఎం వెల్లడించారు. రాష్ట్రంలోని ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

**గత ప్రభుత్వం భారీగా అవినీతి, దుబారాకు పాల్పడింది..**

"దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఇన్నేళ్లలో ఇప్పటివరకూ కులగణన జరగలేదు. సమాజానికి ఎక్స్ రే వంటి కులగణన దేశమంతా జరగాలని రాహుల్ గాంధీ చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ.. అసెంబ్లీలో బిల్లు కూడా ప్రవేశపెట్టాం. ఎస్సీల వర్గీకరణ కోసం 35 ఏళ్లుగా ఉద్యమం సాగుతోంది. దశాబ్దాలుగా నానుతున్న ఎస్సీ వర్గీకరణపై కూడా అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టాం. అబద్ధాల పునాదుల మీద మేము ప్రభుత్వాన్ని నడపలేం. గత ప్రభుత్వం భారీగా అవినీతి, దుబారాకు పాల్పడింది. దుబారా ఖర్చులను తగ్గించుకుంటూ అప్పులు చెల్లిస్తున్నాం. ఒక్క ఇసుక విక్రయంలోనే రోజువారీ ఆదాయం రూ.3 కోట్లు పెరిగింది. రాష్ట్రంలో జీఎస్టీ వసూళ్లలో 17 శాతం పెరుగుదల నమోదైంది. ధరల పెరుగుదలను నియంత్రించడంలో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్గా ఉంది.

**మంత్రివర్గం నుంచి మంత్రులను తొలగిస్తేనే.. పట్టు ఉన్నట్టా?**

నాకు పరిపాలనపై పట్టు రాలేదని కొందరు అంటున్నారు. మంత్రివర్గం నుంచి మంత్రులను తొలగిస్తేనే.. పట్టు ఉన్నట్టా? అధికారులను తొలగించి, బదిలీలు






చేస్తేనే పాలనపై పట్టు సాధించినట్లు అవుతుందా? ఎలాంటి ఆరోపణలు లేకుండా ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తున్నాం. ప్రభుత్వ పథకాల్లో పారదర్శకంగా వ్యవహరించాలని మా ఎమ్మెల్యేలకు.. అసలైన అర్హులకు పథకాలు తప్పకుండా వర్తింపజేయాలని అధికారులకు చెబుతున్నాను. అన్నింటినీ సవ్యంగా సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్లడమే నా విధానం. అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వంపై నమ్మకం కలిగించడమే మా లక్ష్యం" అని సీఎం అన్నారు.

స్వయం ఉపాధిపైనా రాష్ట్ర ప్రభుత్వం దృష్టి: డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క
డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. "ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తూనే స్వయం ఉపాధి కల్పించాలనేదే ప్రభుత్వ లక్ష్యం. యువ వికాసం పథకాన్ని ఉపయోగించుకొని యువత ఉపాధి కల్పించుకోవాలి. ఉద్యోగాలు లభించక గ్రామీణ యువత ఇబ్బందులు ఎదుర్కొంటోంది. యువ వికాసం పథకాన్ని గ్రామీణ యువత సద్వినియోగం చేసుకోవాలి. ఏడాది వ్యవధిలోనే గ్రూప్-1 పరీక్షలు నిర్వహించి ఫలితాలు కూడా ఇచ్చాం. రాష్ట్రంలో ఒకప్పుడు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని ధర్నాలు జరిగేవి. ఇప్పుడు నోటిఫికేషన్ల మధ్య కొంత గ్యాప్ ఇవ్వాలని ధర్నాలు జరిగే రోజులొచ్చాయి. యువతకు ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాల కల్పనతో పాటు స్వయం ఉపాధిపైనా రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది" అని భట్టి అన్నారు.

**'రాజీవ్ యువ వికాసం' .. ఎవరి కోసం.. ఎందుకు?**

'రాజీవ్ యువ వికాసం' పథకంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం చేయనుంది. యువ వికాసానికి ఇవాళ్టి నుంచి ఏప్రిల్ 4 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఏప్రిల్ 6 నుంచి మే 30 వరకు లబ్ధిదారుల ఎంపిక, యూనిట్ల కేటాయింపు ప్రక్రియ ఉంటుంది.
కేటగిరి-1 కింద రూ.లక్ష వరకు రుణం.. 80 శాతం రాయితీ
కేటగిరీ-2 కింద రూ.2 లక్షల వరకు సాయం.. 70 శాతం రాయితీ
కేటగిరీ-3 కింద రూ.3 లక్షల వరకు సాయం.. 60 శాతం రాయితీ ఇవ్వనుంది.

# మాజీ డీసీపీ రాధాకిషన్‌కు హైకోర్టులో చుక్కెదురు

**వ్యాపార వేత్త కిడ్నాప్ కేసుపై క్వాష్ పిటిషన్ కొట్టివేత**
**క్రియా హెల్త్కేర్ అధినేతపై బెదిరింపులు, చిత్రహింసలపై హైకోర్టు ఆగ్రహం**
**దర్యాప్తు కొనసాగించి ఛార్జిషీట్ దాఖలు చేయాలని ఆదేశాలు**
**ఈ కేసులో 10 నిందితునిగా పుష్ప2 నిర్మాత నవీన్ ఎర్నేని**




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఫోన్ టాపింగ్ కేసులో మాజీ డీసీపీ రాధాకిషన్ రావును విచారించేందుకు అప్పట్లో రెండు రోజుల పాటు కస్టడీకి తీసుకున్నారు. ఈ కేసు విచారణ చేపట్టిన పోలీసులు చెన్నుపాటి వేణుమాధవ్పై నిందితులు ప్రవర్తించిన తీరుపై దర్యాప్తు చేపట్టి కీలక ఆధారాలు కోర్టుకు సమర్పించారు. అయితే తమపై నమోదైన కేసు కొట్టివేయాలని నిందితులు దాఖలు చేసిన పిటిషన్లను హైకోర్టు కొట్టివేయడంతో పోలీసులు మరోసారి దర్యాప్తు ప్రారంభించడంతో పాటు ఈ కేసుకు సంబంధించి ఛార్జిషీట్ దాఖలు చేయనున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక నిందితుడు టాస్క్ ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావుతో పాటు మరో 10 నిందితులకు హైకోర్టులో చుక్కెదురైంది. ప్రముఖ వ్యాపార వేత్త చెన్నుపాటి వేణుమాధవ్ను కిడ్నాప్, చిత్రహింసల కేసు కొట్టివేయాలని రాధాకిషన్రావు ఇతర నిందితులు దాఖలు చేసిన మూడు క్వాష్ పిటిషన్లను హైకోర్టు సోమవారం కొట్టివేసింది. క్రియా హెల్త్కేర్ అధినేత చెన్నుపాటి వేణుమాధవ్ ఫిర్యాదు మేరకు టాస్క్ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావు, సీఐ గట్టు-మల్లుతో పాటు- మరో 9 మంది నిందితులపై జూబ్లి%ఎ%హిల్స్ పోలీసులు సెక్షన్ 386, 365, 341, 120బి రెడ్ విత్ 34, సెక్షన్ల కింద కేసునమోదు చేశారు. వివరాల్లోకి వెళితే క్రియా పేరుతో 2011లో హెల్త్ కేర్ సర్వీస్ను వ్యాపారవేత్త వేణుమాధవ్ ప్రారంభించాడు. ఆంధ్రప్రదేశ్లో హెల్త్ కేర్ సెంటర్లు, ఖమ్మంలో -టె-లి మెడిసిన్, జాతీయ రహదారులపై అత్యవసర వాహనాలు ఏర్పాటు- చేశాడు. ఉత్తర్ప్రదేశ్లో హెల్త్కేర్ సెంటర్ల ప్రాజెక్టు తమకు వచ్చిన సమయంలో సూరెడ్డి గోపాల క్రిష్ణ, రాజశేఖర్ తలశిల, ఏర్నేని నవీన్, మందాలపు రవి కుమార్లను పార్ట్ -టైమ్ డైరెక్టర్లుగా, బాలాజీని సీఈవోగా నియమించారు. అయితే చంద్రశేఖర్ వేగే తమ కంపెనీలో షేర్లు కొని డైరెక్టర్లతో కుమ్మ-క్కై-్క, సంస్థ మొత్తాన్ని స్వాధీన పరుచు కునేందుకు ప్రయత్నించాడు. దీన్ని తాను వ్యతిరేకించడంతో టాస్క్ఫోర్స్ డీసీపీ రాధాకిషన్ రావు, ఎస్ఐ మల్లికార్జున్, ఇన్స్పెక్టర్ గట్టు మల్లు సాయంతో కిడ్నాప్ చేయించి, డీసీపీ కార్యాలయంలో చిత్రహింసలకు గురి చేశారని బాధితుడు ఫిర్యాదులో తెలిపారు. చంద్రశేఖర్ వేగే చెప్పినట్లు-గా వినాలని, లేకుంటే చంపేస్తామని రాధాకిషన్ బెదిరించినట్లు- బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్న ప్రతీ విషయంపై జూబ్లీహిల్స్ పోలీసులు విచారణ చేపట్టారు. తాజాగా నిందితుల క్వాష్ పిటిషన్ హైకోర్టు కొట్టివేయడంతో సిట్ అధికారులు దర్యాప్తు వేగవంతం చేసి చార్జిషీట్ దాఖలు చేయనున్నట్లు తెలియవచ్చింది. ఈ కేసులో క్రియా పేరుతో హెల్త్ కేర్ సర్వీస్ను ప్రారంభించిన వ్యాపారవేత్త వేణుమాధవ్ను మాజీ డీసీపీ రాధాకిషన్ రావు, ఎస్ఐ మల్లికార్జున్, మరో ఇన్స్పెక్టర్ సాయంతో కిడ్నాప్ చేయించి, డీసీపీ కార్యాలయంలో చిత్రహింసలకు గురి చేశారు. ఈ కేసులో మరో నిందితుడు చంద్రశేఖర్ వేగే చెప్పినట్లు-గా వినాలని, లేకుంటే చంపేస్తామని రాధాకిషన్ బెదిరించినట్లు- విచారణాధికారులు కీలక ఆధారాలు సేకరించారు. అలాగే ఈ కేసులో అప్పటి సీఐ గట్టు- మల్లు రూ.10 లక్షలు తీసుకున్న విషయంపైనా పూర్తిస్థాయిలో విచారణ చేపట్టారు. వ్యాపార వేత్త వేణుమాధవ్ కిడ్నాప్ వ్యవహారంలో ఎవరికీ తెలియకుండా సీఐ గట్టు- మల్లు బృందానికి తాను రూ.10 లక్షలు ఇచ్చినట్లు- బాధితుడు కోర్టుకు సైతం కీలక అధారాలు సమర్పించారు.

**మూడు రోజుల నిర్బంధం :** టాస్క్ఫోర్స్ కార్యాలయంలో వ్యాపార వేత్త వేణుమాధవ్ను మూడు రోజుల పాటు నిర్బంధించి చిత్రహింసలకు గురిచేసి, ఆపై చంపుతామని బెదిరించిన విషయాలపై సిట్ అధికారులు విచారణ చేపట్టారు. చిత్ర హింసలకు గురిచేసి విషయాలు మీడియాకు, ఉన్నతాధికారులకు చెప్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని మాజీ డీసీపీ రాధాకిషన్రావు, అప్పటి సీఐ గట్టు మల్లు బెదిరించిన అంశంపై సిట్ అధికారులు కీలక ఆధారాలు సేకరించారు.

**నిందితుల పాత్రపై నివేదిక :** క్రియా హెల్త్ కేర్ సర్వీస్ షేర్లను కాజేయడంతో టాస్క్ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్, ఇతర నిందితుల పాత్రపై సిట్ అధికారులు సేకరించిన ఆధారాలను నివేదిక రూపంలో కోర్టుకు సమర్పించారు. కాగా వ్యాపారవేత్త వేణుమాధవ్ను ఎలా బెదరించాలి ?,ఎలా లొంగదీసుకుని రూ. 100 కోట్ల విలువ చేసే కియా హెల్త్కేర్ షేర్లను దక్కించుకోవాలన్న నిందితుల ప్లాన్లో కీలక విషయాలపై దర్యాప్తు జరిపారు. వేణామాధవ్ను ఎక్కడి నుంచి కిడ్నాప్ చేయాలి, ఏ విధంగా చిత్రహింసలకు గురిచేస్తే దారిలోకి వస్తాడన్న విషయాలపై నిర్మాత ఏర్నేని నవీన్ ఇచ్చిన ఆదేశాలను మాజీ డీసీపీ రాధాకిషన్రావు పాటించాడని పోలీసులు గుర్తించారు. ఈ కేసుపై దర్యాప్తు వేగవంతం చేసిన పోలీసులు సదరు నిర్మాత పాత్రపై విచారణ జరిపి కీలక ఆధారాలు సేకరించినట్లు పోలీసులు చెబుతున్నారు.

# అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ బిల్లు..


- 42 శాతానికి బీసీ రిజర్వేషన్లు పెంచాలని నిర్ణయించాం మద్దతు ఇవ్వండి
- బిల్లు కేంద్ర ఆమోదం పొందేందుకు అన్ని పార్టీలు కలసిరావాలి
- ప్రధాని మోడీ అపాయింట్మెంట్ ఇప్పించాలని కేంద్ర మంత్రులు .కిషన్ రెడ్డి, బండి లకు వినతి
- వివాదాలకు తావు లేకుండా బలహీన వర్గాలకు న్యాయం చేయాలని పిలుపు
- కులగణన, బీసీ రిజర్వేషన్ల ప్రక్రియ ఏడాది లోపు పూర్తి చేస్తాం
- సభలో సీఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందేందుకు కలిసి రావాలని అన్ని రాజకీయ పార్టీలకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు. ఆ క్రమంలో ప్రధాని మోదీ అపాయింట్మెంట్ ఇప్పించాలని కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్లకు ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే మాజీ సీఎం, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్కు సైతం తమతో కలిసి రావాలన్నారు. రిజర్వేషన్ల సాధనకు తాను నాయకత్వం వహిస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కలిసి కట్టుగా అందరం ప్రధాని మోదీ వద్దకు వెళ్దామని ఆయన అన్ని పార్టీలకు పిలుపు నిచ్చారు. ఆ క్రమంలో ప్రధాని మోదీ అపాయింట్మెంట్ ఇప్పించాలని కేంద్ర మంత్రులు జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్లకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఆ క్రమంలో తాము రాహుల్ గాంధీ అపాయింట్మెంట్ సైతం తీసుకుంటామన్నారు. ఈ బిల్లు కోసం లోక్ సభలో పోరాటం చేయాలని ఆయనను కోరతానని తెలిపారు. ఇక బీఆర్ఎస్ అధ్యక్షుడు, తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ సైతం కలిసి రావాలని కోరుతున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. వివాదాలకు తావు లేకుండా బలహీన వర్గాలకు న్యాయం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. మంగళవారం అసెంబ్లీలో ఆమోదానికి బీసీ రిజర్వేషన్ బిల్లు వచ్చింది. ఈ బిల్లు ఆమోదం కోసం చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 42 శాతానికి బీసీ రిజర్వేషన్లు పెంచాలని నిర్ణయించి.. ఈ బిల్లు పెట్టామని పేర్కొన్నారు. అలాగే రాజకీయంగానూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామన్నారు. బీసీలకు రిజర్వేషన్లపై పార్టీలకతీతంగా ఐక్యంగా ఉన్నారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. 1979లోనే ఈ రిజర్వేషన్ల కోసం మండల్ కమిషన్ వేశారని గుర్తు చేశారు. మండల్ కమిషన్తోనే బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత అని ఆయన గుర్తు చేశారు. కులగణన, బీసీ రిజర్వేషన్ల ప్రక్రియ ఏడాది లోపు పూర్తి చేస్తామని చెప్పారు. రిజర్వేషన్లపై కేంద్రం అంగీకారం కోసం పోరాడతామని వెల్లడించారు. తెలంగాణలో 56.36 శాతం బలహీనవర్గాలు ఉన్నాయని వివరించారు. బలహీనవర్గాలకు అండగా నిలబడాలనే.. కామారెడ్డి సభలో డిక్లరేషన్ పెట్టామని సీఎం రేవంత్ పేర్కొన్నారు. లోక్సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ చెప్పినట్లే.. తెలంగాణలో కులగణన చేశామన్నారు. గతేడాది ఫిబ్రవరి 4న కేబినెట్లో తీర్మానం చేశామని చెప్పారు. తొలి దఫా సర్వేలో పాల్గొనని వారికి మరో అవకాశమిచ్చామన్నారు. 3.55 కోట్ల మందికిపైగా సంపూర్ణ వివరాలు అందించారన్నారు. ఈ సర్వేలో 75 వేలమంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. తెలంగాణలో తమ పార్టీ అధికారంలోకి వస్తే కుల గణన సర్వే నిర్వహిస్తామని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రకటించారు. ఇక 2023 ఏడాది చివర్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో పార్టీ కొలువు తీరింది. ఈ నేపథ్యంలో 2025 ఏడాది ప్రారంభంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కులగణన చేపట్టింది. అయితే ఈ సర్వేలో బీసీల శాతం తగ్గిందంటూ ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీ ఆరోపించింది. అంతేకాకుండా ఈ సర్వే అంతా తప్పుల తడకగా అభివర్ణించింది. ఇక ఈ విమర్శలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం బలంగా తొసిపుచ్చింది. అలాగే కులగణనలో పాల్గొనని వారి కోసం మరో అవకాశాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం కల్పించిన సంగతి తెలిసిందే.

# వర్సిటీ పేరు మార్పు ఎవరికీ వ్యతిరేకం కాదు

- తొలి తరం తెలంగాణ పోరాట యోధుడు సురవరం పేరు పెడుతున్నాం
- చర్లపల్లి రైల్వే టర్మినల్ కు పొట్టి శ్రీరాములు పేరు
- తేల్చి చెప్పిన సీఎం రేవంత్




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలుగు యూనిర్సిటీ పేరు మార్పుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టతనిచ్చారు. పొట్టి శ్రీరాములు పేరును మార్చినంత మాత్రనా ఆయన త్యాగాలను తక్కువ చేసినట్లు కాదని అన్నారు. తెలుగు వర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరుకు బదులు సురవరం ప్రతాపరెడ్డి పేరు పెడుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. పొట్టి శ్రీరాములు వర్సిటీ పేరు మార్పు బిల్లును మంత్రి దామోదర రాజనర్సింహ సభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. తెలుగు విశ్వ విద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును తొలగిస్తూ సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టాలని రాష్ట్ర గత శాసనసభ సమావేశాల్లో సభ దృష్టికి వచ్చిందన్నారు. ఈ మేరకు తెలుగు వర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరును తొలగిస్తూ సురవరం ప్రతాప రెడ్డి పేరును పెడుతున్నట్లు చెప్పారు. పేరు మార్చినంత మాత్రాన పొట్టి శ్రీరాములు త్యాగాలను తక్కువగా చూడటం లేదన్నారు. ఆయన ప్రాణత్యాగాలను మనం స్మరించుకోవాలన్నారు. పొట్టి శ్రీరాములు వర్సిటీ పేరు మార్చడం ఎవరికీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. పొట్టి శ్రీరాములు వర్సిటీ ఏపీలో కొనసాగుతోందన్నారు. తెలంగాణ వచ్చాక అనేక వర్సిటీలకు పేర్లు మార్చుకున్నామని చెప్పారు. తెలంగాణ కోసం పోరాటం చేసిన గొప్ప వ్యక్తులను స్మరించుకోవడం ంతో అవసరమన్నారు. తెలంగాణ వచ్చాక ఆర్టీసీ, పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేర్లు మార్చుకున్నామని చెప్పారు. కొన్ని వర్సిటీలకు ప్రొఫెసర్ జయశంకర్, కొండా లక్ష్మణ్ బాపూజీ, పీవీ నరసింహారావు పేర్లు పెట్టుకున్నామని తెలిపారు. అదే ఒరవడిలో తెలుగు వర్సిటీ పేరును మారుస్తున్నామన్నామని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిర్ణయం ఒక వ్యక్తి కోసమో.. ఒక కులం కోసమో కాదన్నారు. సురవరం ప్రతాప్రెడ్డి తెలంగాణకు గొప్ప సేవ చేశారని గుర్తు చేశారు. నిజాంకు వ్యతిరేకంగా సురవరం ప్రతాప్రెడ్డి పోరాడారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయాలు కలుషితమయ్యాయో నాయకుల ఆలోచనలు కలుషితమయ్యాయో తెలియడం లేదన్నారు. పొట్టి శ్రీరాములు చేసిన కృషిని ఎవరూ తక్కువగా చూడటంలేదని.. వారి ప్రాణత్యాగాన్ని గుర్తించి అందరూ స్మరించుకోవాలన్నారు. పరిపాలనలో భాగంగా కొన్ని పాలనా పరమైన నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన వారిని స్మరించుకుని వారి పేర్లు పెట్టుకున్నామని చెప్పారు. రాష్ట్ర పునర్విభజన తరువాత గత పదేళ్లుగా ఈ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. కొన్ని వర్గాలకు కొందరు అపోహలు కలిగించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కేంద్ర పదవుల్లో వారు కూడా ఇలా చేయడం సమంజసం కాదన్నారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి కాళోజీ పేరు పెట్టుకున్నామని.. ఇది ఎన్టీఆర్ ను అగౌరవపరిచినట్టు కాదు అని తెలిపారు. ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ యూనివర్సిటీకి ప్రొఫెసర్ జయశంకర్ పేరు పెట్టుకున్నామని చెప్పారు. వైఎస్ పేరుతో ఉన్న హార్టికల్చర్ యూనివర్సిటీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టుకున్నామన్నారు. వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీకి పీవీ పేరును పెట్టుకున్నామన్నారు. ఇందులో భాగంగానే పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టుకున్నామని చెప్పారు. ఏపీలో ఆ పాత పేర్లతో కొనసాగుతున్న యూనివర్సిటీలకు తెలంగాణలో పేర్లు మార్చుకున్నామన్నారు. ఒకే పేరుతో రెండు యూనివర్సిటీలు ఉంటే పరిపాలనలో గందరగోళం ఉంటుందన్నారు. అందుకే తెలంగాణ రాష్ట్రంలోని యూనివర్సిటీలకు, సంస్థలకు తెలంగాణ పేర్లు పెట్టుకుంటున్నామని వెల్లడించారు. అంతే కానీ వ్యక్తులను అగౌరవపరిచేందుకు కాదని క్లారిటీ ఇచ్చారు. విశాల ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు%ొ% బాధ్యతాయుత పదవుల్లో ఉన్నవారు కులాన్ని ఆపాదిస్తున్నారని మండిపడ్డారు. కుల, మత ప్రాతిపదికన విభజించి రాజకీయ ప్రయోజనాలు పొందాలనుకుంటే అది తప్పని అన్నారు. గుజరాత్లో సర్దార్ వల్లభాయ్ పటేల్ పేరుతో ఉన్న స్టేడియం పేరు తొలగించి ప్రధాని మోదీ పేరు పెట్టారన్నారు. తాము అలాంటి తప్పిదాలు చేయలేదని.. చేయమని స్పష్టం చేశారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్కు పొట్టి శ్రీరాములు పేరు పెట్టుకుందామన్నారు. చిత్తశుద్ధి ఉంటే కిషన్ రెడ్డి, బండి సంజయ్ కేంద్రం నుంచి అనుమతులు తీసుకురావాలని అన్నారు. బల్కంపేట నేచర్ క్యూర్ హాస్పిటల్కు రోశయ్య పేరు పెట్టుకుందామన్నారు. రోశయ్య సేవలను కీర్తించుకునేలా అక్కడ వారి విగ్రహాన్ని ఆవిష్కరించుకుందామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
సర్కిల్-13, KZ, GHMC, కొటేషన్ ఆహ్వానిస్తూ ప్రకటన
నిట్ నెం.46/EE/CIRCLE-13/KZ/GHMC/2024-25, తేదీ: 15-03-2025
పని పేరు: గోల్కొండ-67, సర్కిల్-13, కెజెడ్, GHMC పరిధిలోని ఒవైసీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో /1)గ్యాంపుల్ బాక్సింగ్ రింగ్, వివరణాత్మక స్పెసిఫికేషన్‌తో ఫ్లోరింగ్ (మొత్తం వైశాల్యం 25 అడుగులుX25 అడుగులు) బి) రౌండ్ షీల్డ్స్, జబ్ స్టాక్స్, ఫ్యాన్ ప్యాడ్, పంచింగ్ బ్యాగ్, మొక్కజొన్న బ్యాగ్, టియర్ డ్రాప్, ఫోర్స్ టెన్ యాంగిల్ బ్యాగ్ మొదలైన బాక్సింగ్ ఉపకరణాల కోసం యూనిట్ ధరల కోసం కోట్‌లు ఆహ్వానించబడ్డాయి. **డౌన్‌లోడ్ ప్రారంభ/ముగింపు తేదీ మరియు సమయం :** 17-03-2025 11.00 గం॥ల నుండి 19-03-2025 మ॥ 11.00 గం॥ల వరకు మాత్రమే. **అధికారి పేరు మరియు చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-13, KZ, GHMC మరిన్ని వివరాలకు దయచేసి కింద సంతకం చేసిన వారి కార్యాలయాన్ని సందర్శించండి.9849906750.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-13, KZ, GHMC
DIPR.RO.No.11585-PP/CL/Advt/1/2024-25 , Dt: 17-03-2025

సూర్య
విజయవాడ
మంగళవారం
18 మార్చి 2025



సంపాదకీయం
editpage@suryaa.com

# శాసనసభ సమావేశాల సమర్ధత పెరగాలి!

శాసనసభ సమావేశాల సమర్ధత పెరగాలి!

భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో శాసనసభలు కీలకమైన భూమికను పోషిస్తాయి. ప్రభుత్వ విధానాలను రూపొందించడంలో, చట్టాలను అమలు చేయడంలో, మరియు ప్రభుత్వ పనితీరును పర్యవేక్షించడంలో శాసనసభ సమావేశాల పని దినాలు ఎంతో కీలకం. పని దినాలు ఎక్కువగా ఉంటే ప్రభుత్వ నిర్ణయాలు ప్రజల అభివృద్ధికి దోహదపడతాయి, అయితే పని దినాల తగ్గుదల ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపిస్తుంది . తాజా పరిణామాలు గమనిస్తే భారత పార్లమెంటు సమావేశాల పని దినాలు గత కొన్ని దశాబ్దాలుగా తగ్గుముఖం పడుతూ ఉన్నాయి. . ప్రతి ప్రభుత్వ విధానం శాసనసభలో చర్చించబడాలి. ఇది ప్రజలకు ప్రయోజనం కలిగేలా సరైన చట్టాలు అమలులోకి రావడానికి సహాయపడుతుంది. పని దినాలు తగ్గితే చట్టాలు పూర్తిగా చర్చించబడక ముందే ఆమోదం పొందే అవకాశం ఉంది, ఇది అనేక సమస్యలకు దారి తీస్తుంది. శాసనసభ సభ్యులు ప్రభుత్వ నిర్ణయాలను ప్రశ్నించవచ్చు. ప్రభుత్వ విధానాలపై లోతైన చర్చ జరిగితే అవినీతి మరియు అక్రమ చర్యలను నివారించవచ్చు. ప్రతి ప్రాంతానికి చెందిన ప్రజా ప్రతినిధులు తమ నియోజకవర్గాల సమస్యలను సభలో ప్రస్తావించి, ప్రభుత్వం నుంచి తగిన చర్యలు తీసుకునేలా చూడగలరు. పని దినాలు తగ్గిపోతే ప్రజా సమస్యలు నిర్లక్షించబడే ప్రమాదం ఉంది. శాసనసభ సమావేశాలు ఎక్కువ రోజులు జరిగితే ప్రజలకు సంబంధించిన అంశాలు పూర్తిగా చర్చించబడతాయి, వాటిపై సరైన నిర్ణయాలు తీసుకోవచ్చు.

కాని ప్రస్తుతం ఈ పని దినాలు తగ్గడం ప్రజాస్వామ్య విధానాలపై, ప్రభుత్వ విధానాల ఆమోదంపై, మరియు సమగ్ర చర్చలపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. భారత పార్లమెంటు సాధారణంగా మూడు ప్రధాన సమావేశాలను నిర్వహిస్తుంది: బడ్జెట్ సమావేశం, వర్షాకాల సమావేశం, శీతాకాల సమావేశం. గతంలో, పార్లమెంటు సంవత్సరానికి సగటున 120 నుండి 140 వరకు పని దినాలను కలిగి ఉండేది. అయితే, ఇటీవల ఈ సంఖ్య గణనీయంగా

## శాసనసభ సమావేశాల సమర్ధత పెరగాలి!

తగ్గింది. ప్రస్తుత నేపథ్యంలో కనీసం 60–100 రోజులు సభ సమావేశాలు జరపాలని నిపుణులు సూచిస్తున్నారు. కానీ, ఇటీవల చాలా రాష్ట్రాల్లో 30 రోజుల కంటే తక్కువ పని దినాలు ఉంటున్నాయి. దీని వల్ల ప్రభుత్వం ఎటువంటి చర్చ లేకుండా నిర్ణయాలు తీసుకునే ప్రమాదం పెరుగుతోంది. ప్రజలకు సంబంధించిన ఆరోగ్య, విద్య, ఉపాధి, వ్యవసాయ సమస్యలు పూర్తిగా చర్చించబడవు. దీని వల్ల ప్రజలకు నష్టం కలుగుతుంది, నిర్ణయాలు ప్రజలకు అనుకూలంగా ఉండవు.

ఈ సమావేశాల పనిదినాల తగ్గుదలకు కారణాలను గమనిస్తే అనేకం కనబడుతున్నాయి. ప్రధాన రాజకీయ పార్టీల మధ్య విభేదాలు, అవిశ్వాసం, మరియు నిరంతర విపక్ష వ్యూహాలు పార్లమెంటు పనులను అడ్డుకుంటున్నాయి. సభలో సభ్యుల నిరసనలు, అడ్డంకులు, మరియు వ్యక్తిగత దాడులు సమావేశాల పనితీరును ప్రభావితం చేస్తున్నాయి. ప్రభుత్వం, సభ్యులు పార్లమెంటు సమావేశాల కంటే ఇతర రాజకీయ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వడం కూడా ఒక కారణం. పని దినాలు తగ్గడం వల్ల, ముఖ్యమైన విధానాలపై సమగ్ర చర్చలు జరగడం లేదు. ఇది విధానాల నాణ్యతను ప్రభావితం చేస్తోంది. పార్లమెంటు చర్చల లోపం కారణంగా, కార్యనిర్వాహక శాఖకు అధిక అధికారాలు కేంద్రీకృతమవుతున్నాయి. ఇది ప్రజాస్వామ్య సమతౌల్యాన్ని దెబ్బతీస్తోంది. పార్లమెంటు సమర్ధతపై ప్రజల విశ్వాసం తగ్గుతోంది. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతోంది.

గతంలో పార్లమెంటు సమావేశాల పని దినాలు ఎక్కువ ఉండటం దేశ అభివృద్ధికి ఒక ముఖ్య అంశంగా నిలిచింది. పార్లమెంటు సమావేశాలు ఎక్కువ రోజులు నిర్వహించబడడం వల్ల విధానాల రూపకల్పన, చర్చలు, సమీక్షలు సమర్ధవంతంగా జరిగాయి. ఇది భారతదేశ ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో ప్రగతికి దోహదపడింది. పని దినాలు ఎక్కువగా ఉండడం వల్ల, ప్రతిపాదిత చట్టాలు, విధానాలపై సమగ్ర చర్చలు జరిగాయి. సభ్యులు వివిధ కోణాల నుండి అంశాలను పరిశీలించి, సమీక్షించి, మెరుగైన విధానాలను రూపొందించగలిగారు. ప్రభుత్వ కార్యాచరణ, విధానాల అమలు పై పార్లమెంటు సమీక్షలు నిర్వహించగలిగింది. ఇది ప్రభుత్వ పనితీరును మెరుగుపరచడానికి, లోపాలను సరిదిద్దడానికి సహాయపడింది. పని దినాలు ఎక్కువగా ఉండడం వల్ల, ఎంపీలు తమ నియోజకవర్గాల సమస్యలను పార్లమెంటులో ప్రస్తావించడానికి, పరిష్కారాలను కోరడానికి సమయం లభించింది. ఇది ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కీలకంగా నిలిచింది. పార్లమెంటు సమావేశాలు ఎక్కువ రోజులు నిర్వహించబడడం వల్ల, ప్రజాస్వామ్య విధానాలు బలోపేతం అయ్యాయి. వివిధ అంశాలపై విస్తృత చర్చలు, వాదోపవాదాలు జరగడం ద్వారా ప్రజాస్వామ్య స్ఫూర్తి పెంపొందింది.

భారత స్వాతంత్ర్యం తరువాత, జరిగిన పార్లమెంటు సమావేశాలు ఆ కాలంలో, దేశం అనేక సవాళ్లను ఎదుర్కొవడానికి సహాయపడ్డాయి. అందులో ముఖ్యమైనవి : ఆర్థిక సమస్యలు, సామాజిక అసమానతలు, రాజకీయ అస్థిరత. పార్లమెంటు సమావేశాల ఎక్కువ పని దినాలు ఈ సవాళ్లను ఎదుర్కోవడానికి, సమర్ధవంతమైన విధానాలను రూపొందించడానికి సహాయపడ్డాయి అనడంలో సందేహం లేదు. 1991లో ఆర్థిక సంక్షోభ సమయంలో, పార్లమెంటు సమావేశాలు విస్తృత చర్చలు, సమీక్షలు నిర్వహించి, ఆర్థిక సంస్కరణలను ఆమోదించింది. ఇది భారత ఆర్థిక వ్యవస్థను గ్లోబలైజేషన్ వైపు నడిపించింది. సామాజిక న్యాయం, సమానత్వం కోసం అనేక చట్టాలు పార్లమెంటులో చర్చించబడి, ఆమోదించబడ్డాయి. ఉదాహరణకు, దళితుల హక్కులను రక్షించే చట్టాలు, మహిళా సాధికారత చట్టాలు. ఎన్నికల సంస్కరణలు, రాజకీయ పక్షాల ఆర్థిక పారదర్శకత కోసం చట్టాలు పార్లమెంటులో చర్చించబడి, ఆమోదించబడ్డాయి. పార్లమెంటు సమావేశాల పని దినాల పెరుగుదల గతంలో భారతదేశ అభివృద్ధికి, ప్రజాస్వామ్య బలోపేతానికి, విధానాల సమర్ధతకు కీలకంగా నిలిచింది. ఇది దేశం ఎదుర్కొన్న అనేక సవాళ్లను పరిష్కరించడంలో, సమగ్ర విధానాలను రూపొందించడంలో, ప్రజల సంక్షేమాన్ని సాధించడంలో సహాయపడింది.

ప్రస్తుతం భారత పార్లమెంటు సమావేశాల పని దినాల సంఖ్య పెరగడం దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి, విధానాల సమర్ధతకు, మరియు ప్రభుత్వ పనితీరుకు కీలకంగా ఉంటుంది. పని దినాల పెరుగుదల ద్వారా, సభ్యులు విధానాలపై సమగ్ర చర్చలు, సమీక్షలు నిర్వహించగలరు, తద్వారా ప్రజల సమస్యలను సమర్ధవంతంగా పరిష్కరించవచ్చు. పని దినాలు ఎక్కువగా ఉండడం వల్ల, ప్రతిపాదిత చట్టాలు, విధానాలపై సభ్యులు విస్తృతంగా చర్చించగలరు. ఇది విధానాల నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. పని దినాల పెరుగుదల ద్వారా, సభ్యులు ప్రభుత్వ కార్యాచరణను సమీక్షించి, లోపాలను గుర్తించి, సరిదిద్దే అవకాశాన్ని పొందుతారు. సభలో అడ్డంకులను తగ్గించేందుకు, నియమాలను కఠినంగా అమలు చేయాలి. సభ్యుల బాధ్యతను పెంపొందించాలి. ప్రజలు శాసనసభ పనితీరుపై అవగాహన పెంచుకోవాలి. ఇది సభ్యులపై ఒత్తిడిని సృష్టించి, వారి పనితీరును మెరుగుపరచవచ్చు.

ఈ పని దినాల పెంపు కోసం సభా నియమాలను పునర్నిర్మించి, సమావేశాల సమర్ధతను పెంపొందించాలి. ఉదాహరణకు, సభ్యుల హాజరు, చర్చల సమయం, మరియు విధానాల సమీక్షకు సంబంధించిన నియమాలను పునర్నిర్మించాలి. సభ్యులు సమావేశాలకు హాజరు కావడం, చర్చల్లో సక్రియంగా పాల్గొనడం వంటి బాధ్యతలను మెరుగుపరచాలి. సమావేశాల షెడ్యూల్ను పునర్వ్యవస్థీకరించి, పని దినాల సంఖ్యను పెంపొందించాలి.

శాసనసభ సమావేశాల పని దినాల పెరుగుదల ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడానికి అత్యవసరం. విధానాలు సమర్ధవంతంగా అమలు చేయడానికి, ప్రభుత్వ పనితీరును మెరుగుపరిచేందుకు, మరియు ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు పని దినాలను పెంచడం అవసరం.

ప్రజల భాగస్వామ్యం, ప్రభుత్వ నిబద్ధత, మరియు శాసనసభ సమావేశాల సమర్ధత పెరిగితే భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత బలపడుతుంది. పని దినాల పెరుగుదలతో దేశ అభివృద్ధికి దోహదం కలిగే నిర్ణయాలు వేగంగా అమలు చేయగలుగుతాయి.

# విద్యార్థుల నిరసనతో సెర్బియా చిత్రం మారబోతుందా?

- దేశ రాజకీయ, సామాజిక వ్యవస్థపై గణనీయమైన ప్రభావం
- భారీ ర్యాలీతో పరాకాష్టకు చేరుకున్న నిరసనలు
- అవినీతి నిధుల దుర్వినియోగం విద్యార్థుల ఎడతెగని పోరాటం
- ప్రజాస్వామ్య విలువలను రక్షించేందుకు నిర్వహిస్తున్న ఆందోళనలు
- ఇతర దేశాల దృష్టిని ఆకర్షిస్తున్న సెర్బియా రాజకీయ పరిస్థితులు



తేజస్వి
హైదరాబాద్

సెర్బియాలో గత నాలుగు నెలలుగా విద్యార్థుల ఆధ్వర్యంలో జరిగిన నిరసనలు దేశ రాజకీయ, సామాజిక వ్యవస్థపై గణనీయమైన ప్రభావాన్ని చూపించాయి. ఈ నిరసనలు ప్రభుత్వ అవినీతి, నిర్వీర్యత, మరియు అధ్యక్షుడు అలెగ్జాండర్ వుచిచ్ అధికార పాలనపై వ్యతిరేకంగా సాగాయి. మార్చి 15, 2025న జరిగిన భారీ ర్యాలీతో ఈ నిరసనలు పరాకాష్టకు చేరుకున్నాయి. ప్రభుత్వ అవినీతి, ప్రభుత్వ నిర్వీర్యత, అధికార దుర్వినియోగాన్ని నిరసిస్తూ ముఖ్యంగా సెర్బియా చరిత్రలో జరిగిన ముఖ్య విప్లవ ఘటనగా పరిగణించవచ్చు.

ప్రభుత్వంలో అవినీతి వ్యాప్తి చెందిందని, నిధుల దుర్వినియోగం జరుగుతోందని,దీని వల్ల ఇది ప్రజాస్వామ్య విలువలను దెబ్బతింటున్నా యని , సామాజిక న్యాయాన్ని ప్రభావితం చేస్తుందని, ప్రభుత్వం ప్రజల అవసరాలను, సమస్యలను పట్టించుకోకుండా, నిర్వీర్యంగా వ్యవహరిస్తోందని ఆరోపణలు ఉన్నాయి. ఇది ప్రజలలో అసంతృప్తిని పెంచిందని, అధ్యక్షుడు వుచిచ్ అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారని, ప్రజాస్వామ్య వ్యవస్థను క్షీణతకు గురిచేస్తున్నారనిబీ ఎప్పటినుండో విమర్శిస్తున్న విద్యార్థులు అంతటితో ఆగకుండా భారి నిరసనలు చేపట్టారు. ఈ మార్చ్ 15,16 న జరిగిన నిరసనలతో ఈ ఉద్యమ సెగలు తారాస్థాయిని చేరుకున్నాయి.

ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా, ప్రత్యేకంగా మీడియా స్వేచ్ఛ, ఎన్నికల పారదర్శకత, మరియు ప్రజాస్వామ్య విలువలను రక్షించేందుకు నిర్వహించిన ఈ నిరసనలు సెర్బియా చరిత్రనే మలుపు తిప్పే ఘటనగా నిలిచిపోయింది. పైన పేర్కొన్న కారణాలు ఈ నిరసనలకు ప్రధాన కారణాలు అయినప్పటికీ, వీటికి ఊతంగా రైల్వే స్టేషన్ కూలిపోయి 15 మంది మరణించిన ఘటనపై వ్యతిరేకతను ప్రదర్శించడంలో కూడా ఈ నిరసన ప్రధాన పాత్ర పోషించింది. ఈ నిరసనల్లో విస్తృత ప్రజాభాగస్వామ్యం కనిపించింది. విద్యార్థులు, పౌర సమాజ సంస్థలు, రాజకీయ పార్టీలు, సాధారణ పౌరులు ఈ నిరసనల్లో పాల్గొన్నారు. విశేషంగా, యువత ఈ నిరసనల్లో కీలక పాత్ర పోషించింది, ఇది దేశ భవిష్యత్తుపై వారి ఆందోళనను ప్రతిఇతర దేశాల దృష్టిని సెర్బియా రాజకీయ పరిస్థితులబింబిస్తుంది.

ఈ నిరసనలు ప్రస్తుతం సెర్బియాలో ప్రజాస్వామ్య, మీడియా స్వేచ్ఛ, మరియు పారదర్శకతపై చర్చను ప్రేరేపించాయి. ప్రభుత్వ విధానాలపై ప్రజల ఆందోళనలు, నిరసనలు దేశంలో రాజకీయ సంస్కరణలకు దారి తీసే అవకాశం ఉంది. అంతేకాక, ఈ నిరసనలు అంతర్జాతీయంగా కూడా ప్రాధాన్యత సంతరించు కున్నాయి, ఇతర దేశాల దృష్టిని సెర్బియా రాజకీయ పరిస్థితులపై ఆకర్షించాయి. ప్రభుత్వం ఈ నిరసన కోసం బెల్గ్రేడ్లో మొత్తం 1,07,000 మంది హాజరయ్యారని పేర్కొనగా,ఒక స్వతంత్ర పరిశీలకుడు మాత్రం 3,25,000 మందికిపైగా పాల్గొన్నారని తెలిపారు. ఇది సెర్బియా చరిత్రలో అతిపెద్ద నిరసనగా నిలిచింది.

సెర్బియా రాజకీయ పరిస్థితిని గమనిస్తే, సెర్బియా ప్రస్తుతం రాజకీయ అస్థిరతను ఎదుర్కొంటోంది. సెర్బియా ప్రస్తుత అధ్యక్షుడు అలెగ్జాండర్ వుచిచ్ నాయకత్వంలోని ప్రభుత్వ పాలనపై ప్రజలందరూ వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్నారు. వుచిచ్ 2012 నుండి ప్రోగ్రెసివ్ పార్టీ (ఎస్ఎన్ఎస్) నాయకత్వంలో ఉన్నారు, 2017 నుండి అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. అయితే, ఇటీవల నెలకొన్న రాజకీయ అస్థిరత, ప్రభుత్వ పాలనలో లోపాలు, ప్రజాస్వామ్య విలువల క్షీణత వం టి అంశాలు దేశంలో ఆందోళనకు కారణమయ్యాయి.

వుచిచ్ పాలనలో మీడియా స్వేచ్ఛ, న్యాయ వ్యవస్థ స్వతంత్రత, ఎన్నికల పారదర్శకత వంటి ప్రజాస్వామ్య మూలస్థంభాలు క్షీణించాయని విమర్శలు ఉన్నాయి. మీడియా సంస్థలపై ప్రభుత్వ నియంత్రణ పెరగడం, విపక్ష నాయకులపై ఒత్తిడి, ఎన్నికల ప్రక్రియలో అవకతవ కలు వంటి అంశాలు ప్రజాస్వామ్యానికి హాని కలిగిస్తున్నాయన్న ఆరోపణలు వచ్చాయి. ప్రభుత్వంలో అవినీతి వ్యాప్తి చెందిందని, పారదర్శకత లోపించిందని ఫిర్యాదులు ఉన్నాయి. ప్రభుత్వ కాంట్రాక్టులు, నిధుల వినియోగంలో అవినీతి, మరియు అధికార దుర్వినియోగం వంటి అంశాలు ప్రజల నమ్మకాన్ని తగ్గిస్తున్నాయి.

ఇవన్ని కూడా సెర్బియా దేశ అభివృద్ధికి,ఆర్థిక ప్రగతికి అడ్డంకులుగా నిలుస్తున్నాయి. ప్రభుత్వంలో అవినీతి వ్యాప్తి చెందడం, పారదర్శకత లోపించడం వంటి అంశాలు ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపిస్తున్నాయి. అవినీతి కారణంగా విదేశీ పెట్టుబడులు తగ్గుతున్నాయి, ఇది ఆర్థిక వృద్ధిని అడ్డుకుంటోంది. సెర్బియాలో నిరుద్యోగం ఒక ప్రధాన సమస్యగా నిలిచింది. ముఖ్యంగా యువతలో నిరుద్యోగం అధికంగా ఉంది, ఇది సామాజిక అసంతృప్తికి దారి తీస్తోంది. ఉద్యోగ అవకాశాల లేమి, ఆర్థిక సమస్యల కారణంగా యువత విదేశాలకు వలస వెళుతున్నారు. ఇది దేశంలో మేధో నిక్షేపం (బ్రెయిన్ డ్రెయిన్ ) సమస్యను పెంచుతోంది. దేశ రుణ భారం పెరుగుతోంది, ఇది ఆర్థిక స్థిరత్వాన్ని ప్రభావితం చేస్తోంది. రుణ భారం కారణంగా ప్రభుత్వ వ్యయాలు, అభివృద్ధి ప్రణాళికలు ప్రభావితమవుతున్నాయి.

ఇకపోతే అంతర్జాతీయ సమస్యల విషయానికి వస్తే, కొసావోతో సెర్బియా సమస్య కొనసాగుతూనే ఉంది. కొసావో స్వతంత్రతను సెర్బియా అంగీకరించలేదు. ఈ వివాదం కారణంగా సెర్బియా, యూరోపియన్ యూనియన్ (ఈ యు ) సభ్యత్వం స్నేహపూర్వకంగా సాగడం లేదు. సెర్బియా ప్రస్తుతం ఆర్థిక మరియు అంతర్జాతీయ రంగాల్లో పలు ప్రధాన సమస్యలను ఎదుర్కొంటోంది. ఈ సమస్యలు దేశ ఆర్థిక వ్యవస్థను మరియు అంతర్జాతీయ సంబంధాలను ప్రభావితం చేస్తున్నాయి.

ఇకపోతే సెర్బియా అంతర్జాతియగా ఎదుర్కుంటున్న సమస్యలను గమనిస్తే, కొసావో సమస్య, యూరోపియన్ యూనియన్ సభ్యత్వం, రష్యాతో సంబంధాలు, సెర్బియాలో అల్లకల్లోలం సృష్టిస్తూనే ఉన్నాయి. సెర్బియా యురోపియన్ యునియన్ లో సభ్యత్వం కోసం ఎప్పటి నుండో ప్రయత్నిస్తున్నప్పటికీ ఇప్పటివరకు అది సాధ్యం కాలేదు. 2008లో కొసావో స్వతంత్రత ప్రకటించుకుంది. అయితే, సెర్బియా ఈ స్వతంత్రతను గుర్తించలేదు. యూరోపియన్ యూనియన్ సభ్యత్వం కోసంబీ సెర్బియా , కొసావో మధ్య సంబంధాల మధ్య సామా న్య సంబంధాలు ఏర్పడాలి. కోసావో పట్ల సెర్బియా వైఖరి వల్ల కూడా సెర్బియాకు యూరోపియన్ యూనియన్ సభ్యత్వంలో సమస్యలు ఎదురవుతున్నాయి. ప్రజాస్వామ్య మరియు న్యాయ వ్యవస్థ లోపాల వల్ల కూడా సెర్బియా సమస్యల్లో ఉంది. సెర్బియాలో మీడియా స్వేచ్ఛపై పరిమితులు ఉన్నాయి. స్వతంత్ర మీడియా సంస్థలు ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. యురోపియన్ యునియన్ సభ్యత్వం కోసం, మీడియా స్వేచ్ఛ మరియు పారదర్శకత అవసరం. న్యాయ వ్యవస్థపై రాజకీయ ఒత్తిడి ఉంది. ప్రభుత్వంలో అవినీతి వ్యాప్తి చెందింది. అవినీతి నివారణకు కఠిన చర్యలు తీసుకోవాలి. యురోపియన్ యునియన్ సభ్యత్వం కోసం, న్యాయ వ్యవస్థ స్వతంత్రంగా ఉండాలి. సెర్బియా రష్యాతో సాంప్రదాయ బంధాలను కలిగి ఉంది. ఈయు సభ్య త్వం కోసం, విదేశీ విధానంలో ఈయు విధానాలకు అనుగు ణం గా మార్పులు చేయాలి. యురోపియన్ యునియన్ ప్రమా ణాలకు అనుగుణంగా ఆర్థిక సంస్కరణలు చేపట్టాలి. సెర్బియా ఆర్థిక వ్యవస్థలో కొన్ని సమస్యలు ఉన్నాయి. మైనారిటీల హక్కులను రక్షించడంలో లోపాలు ఉన్నాయి. యూరోపియన్ యూనియన్ సభ్య త్వం కోసం, మానవ హక్కులు, మైనారిటీల హక్కులను పరిరక్షిం చాలి. సెర్బియాలో రాజకీయ అస్థిరత కూడా యూరోపియన్ యూని యన్ సభ్యత్వ ప్రక్రియను ప్రభావితం చేస్తోంది. రాజకీయ స్థిరత్వం అవసరం.

ఒక పక్క సెర్బియా అంతర్గతంగా ఇన్ని సమస్యలతో సతమతమవుతూ ఉంటెబీ ఇంకో పక్క దేశవ్యాప్త వ్యతిరేకత,నిరసనలతో అట్టుడుకిపోతుంది. ఇలాంటి పరిస్థితుల్లో ముఖ్యంగా యువత సెర్బియాపై ఇంత వ్యతిరేకత తలెత్తడం సెర్బియాలో పాలనా యంత్రాంగంలో ఏమైనా మార్పులు వస్తాయా? ఈ విద్యార్థుల ఉద్యమం నిజంగానే దేశ యంత్రాంగాన్ని కదిలిస్తుందా? ఈ ఉద్యమ సెగలు నిజంగానే సెర్బియా ప్రగతి చిత్రాన్ని మార్చడంలో ప్రముఖ పాత్ర పోషిస్తాయా? ఇప్పటికే నిరసనలు దేశాల తలరాతలను మార్చిన ఘటనలు ఉన్నాయి కనుక సెర్బియా కూడా ఆ దిశలో అడుగులు ఈ నిరసనలతోనూ వేయవచ్చు.

# 'త్రిభాషా సూత్రం' వివాదం ఎందాక

- హిందీ భాషను 'రుద్దడాన్ని' తీవ్రంగా వ్యతిరేకిస్తూ దక్షిణాది రాష్ట్రాలు
- అధికారిక పత్రాల్లో హిందీ రుపీ సింబల్ ను తొలగించిన తమిళ సర్కారు
- ఇప్పటికే 25 భాషలు కనుమరుగయ్యాయని స్టాలిన్ విమర్శలు
- బంగ్లాదేశ్ దేశంగా ఆవిర్భవించడానికి ప్రధాన కారణం భాషేనన్నది వాస్తవం
- ఆదిశగా దేశం అడుగులు వేస్తే... సమైక్య జీవనానికి విఘాతం




- ఫిరోజ్ ఖాన్
9640466464

జాతీయ విద్యావిధానంలో భాగమైన త్రిభాషా సూత్రంలో దేశవ్యాప్తంగా విద్యార్థులు హిందీ, ఇంగ్లిష్ తోపాటు ఒక స్థానిక భాషను నేర్చుకోవాలని కేంద్ర ప్రభుత్వం పేర్కొన్నది. అయితే దీనిపై దక్షిణాది రాష్ట్రాల్లో.. ముఖ్యంగా తమిళనాడులో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. తమిళనాడు సీఎం స్టాలిన్ ఒక ముందడుగు వేసి రాష్ట్ర అధికారిక పత్రాల్లో హిందీలో ఉన్న రుపీ సింబల్ ను తొలగించి తమిళ రుపీ సింబల్ ను చేర్చడం చర్చనీయాంశంగా మారింది. అంతేకాకుండా త్రిభాష సూత్రంలో దక్షిణాది రాష్ట్రాల్లో హిందీ భాషను బోధిస్తే.. మరి ఉత్తరాది రాష్ట్రాల్లో మూడో భాషగా ఏ లాంగ్వేజ్ ను నేర్పిస్తారని అడగడం సైతం డిస్కషన్ కు దారితీసింది. హిందీవల్లే ఉత్తర భారతంలో ఇప్పటికే 25 భాషలు కనుమరుగయ్యాయని స్టాలిన్ విమర్శించడం చాలా మందిని ఆలోచింపజేసింది. మరో భాషా పోరాటానికైనా తమిళనాడు ప్రజలు సిద్ధంగా ఉన్నారని స్టాలిన్ ప్రకటించడంతో.. ఇప్పుడు ఈ వివాదం ఎంతవరకు వెళ్తుందోననే ఆందోళన చాలా మందిలో కనిపిస్తున్నది.

**ఎనిమిదో షెడ్యూల్ లో...** భారతదేశానికి జాతీయ భాష లేదు. కేంద్ర స్థాయిలో హిందీ, ఇంగ్లిష్ అధికార భాషలుగా ఉన్నాయి. రాష్ట్రాల్లో ప్రాంతీయ భాషలను అధికార భాషలుగా ఉపయోగిస్తున్నారు. 1960 ప్రాంతంలో హిందీ భాషను 'రుద్దడాన్ని' తీవ్రంగా వ్యతిరేకిస్తూ దక్షిణాది రాష్ట్రాల్లో, మరీ ముఖ్యంగా తమిళనాడులో పెద్దయెత్తున ఆందోళనలు పెల్లు బికాయి. ఆ తర్వాత 1963లో అధికార భాషల చట్టం వచ్చింది. అధికార లావాదేవీలన్నింటా హిందీతో పాటు ఇంగ్లిష్ను కూడా వినియోగించడం తప్పనిసరి చేస్తూ ఆ చట్టం తీసుకొచ్చారు. తెలుగు, కన్నడం, తమిళం, మలయాళం, ఒడియా, గుజరాతీ, పంజాబీ, బెంగాలీ వంటి 22 భాషల్ని ఆయా ప్రాంతాల్లో అధికార భాషలుగా రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్ గుర్తించింది. హిందీ అధికార భాషగా లేని రాష్ట్రాలతో కేంద్రం ఇంగ్లిష్ లో ఉత్తరప్రత్యుత్తరాలు జరపాలని నిర్దేశిస్తూ 1967లో అధికార భాషల చట్టాన్ని సవరించారు.


**బంగ్లాదేశ్ ఆవిర్భావానికి మూలం భాషే** పాకిస్తాన్ రెండు ముక్కలు కావడానికి, బంగ్లాదేశ్ దేశంగా ఆవిర్భవించడానికి ప్రధాన కారణం భాషేనన్న వాస్తవాన్ని దేశ పాలకులు మరిచిపోకుంటే బాగుంటుంది. ఇండియా, పాకిస్తాన్ వేరు అయినప్పుడు బంగ్లాదేశ్ ను తూర్పు పాకిస్థాన్గా పిలిచేవారు. వారి మాతృభాష బెంగాలీ. కానీ, వారి భాషకు తగిన గుర్తింపు లేదు. అందుకే, తమ భాషకు గుర్తింపు ఇవ్వాలని అక్కడి ప్రజలు ఉద్యమించారు. ఆ ఉద్యమం 1952 నుంచి నాలుగేళ్లపాటు సాగింది. ఉద్యమాన్ని అణచివేసేందుకు పాక్ ప్రభుత్వం మేధావుల్ని, అధ్యాపకులను జైళ్లలో వేసింది. ఫిబ్రవరి 21న పోలీసులతో కాల్పులు జరిపించింది. మాతృభాష కోసం మొదలుపెట్టిన ఆ ఉద్యమంలో నెత్తురు ఏరులైపారింది. ఆ తర్వాత రెండు ప్రాంతాల మధ్య తీవ్ర వైరుధ్యం నెలకొంది. ఆఖరికి దేశం రెండుగా విడిపోవడానికి కారణమైంది. 1971లో బంగ్లాదేశ్ ఏర్పడింది.

**మాతృభాషతోనే లాభం ..** భాష ప్రజల సంస్కృతిని ప్రతిబింబిస్తుంది. భారతదేశం బహుభాషా, బహుళ-మత గుణములు కలిగిన ఒక విశ్వ విఖ్యాతమయిన దేశం. అంతేకాదు ఎవరికైనా మాతృ భాష అంటే మమకారం ఉంటుంది. భాష అనేది కేవలం భావాలు వ్యక్తం చేయడమే కాదు.. ఒక జాతి ఉనికిని, సంస్కృతిని, జీవన విధానాన్ని పరిచయం చేస్తుంది. మాతృభాష ఎంత గట్టిగా నేర్చుకుంటే దాని ద్వారా ఇతర భాషల్ని అంత గట్టిగా నేర్చుకోగలరని మెకంజి, వాకర్ లాంటి భాషా శాస్త్రవేత్తలు ఎప్పుడో చెప్పారు. ఇతర భాషలకన్నా మాతృభాషలో నేర్చుకోగల సామర్థ్యం ఎక్కువగా ఉంటుందని సాథియాసీలన్, కీసర్ ఎట్ ఆల్ లాంటి పరిశోధకులు తేల్చి చెప్పారు.

**దేశం విచ్ఛిన్నం కాకుండా..** స్వాతంత్ర్యానికి పూర్వం సైతం హిందీ భాషను బలవంతంగా రుద్దే ప్రయత్నాలు జరిగితే, దక్షిణాది రాష్ట్రాలన్నీ కలిపి ప్రత్యేక ద్రవిడనాడు ఏర్పాటు చేయాలనే డిమాండ్ కూడా వచ్చింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా దేశ వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో హిందీని తప్పనిసరి చేసేందుకు ప్రయత్నాలు జరిగాయి. దేశంలో హిందీయేతర భాషలు మాట్లాడేవారు 60 శాతమంది ఉంటే... హిందీ, దానికి దగ్గరగా ఉండే భాషలు మాట్లాడేవారు 40 శాతమంది ఉంటారు. వాస్తవాలిలా ఉంటే హిందీ భాష మాత్రమే దేశాన్ని ఏకం చేయగలదనడం అవివేకమే- అవుతుంది. హిందీ భాషను నేర్చుకోవడం తప్పనిసరి చేసినా, ఉద్యోగావకాశాలను షరతుగా విధించినా మళ్లీ ఆందోళనలు చెలరేగే ప్రమాదముంది. అంతేకాకుండా హిందీ భాషపై తీవ్ర విముఖత పెరుగుతుంది. దేశం మనుగడకు ఒకే ఒక్క అధికార భాష ఉండాల్సిన అవసరం లేదు. ఏడున్నర దశాబ్దాలుగా భారతదేశం ఒకే ఒక్క అధికార భాషను అమలు చేయకుండా సైతం మనుగడలో ఉంది.

# ' సెకి ' విద్యుత్ కొనుగోలు ఒప్పందం ఎన్డిఏ పిల్లిమొగ్గలు!

రాష్ట్రంలో గత వైకాపా ప్రభుత్వం 2021 వ సంవత్సరంలో సెకి సంస్థ తో చేసుకున్న సోలార్ విద్యుత్ కొనుగోలు ఒప్పందంపై తెలుగుదేశం పార్టీ పిల్లిమొగ్గలు వేస్తున్న వైనం విస్తుగొల్పుతోంది. ఇప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఒప్పందాన్ని రద్దు చేసుకోలేమని అది ప్రభుత్వ విశ్వసనీయతకు భంగకరం అవుతుందని చట్టసభలో సెలవు ఇచ్చారు. ఇదే తెలుగుదేశం పార్టీ ఒప్పందం ప్రకారం విద్యుత్ కొనుగోలు ధర అధికంగా ఉందని,అందువల్ల రాష్ట్ర ప్రజలపై మోయలేని భారం పడుతుందని ఒప్పందానికి వ్యతిరేకంగా న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. విద్యుత్ కొనుగోలు ధర అధికంగా ఉన్నమాట నిజం. ఒప్పందం అమలు జరిగితే రాష్ట్ర ప్రజలపై ఒక లక్ష పదివేల కోట్ల రూపాయల అదనపు భారం పడుతుంది. తెలుగుదేశం పార్టీ కోర్టుకి పోయింది కూడా ఇదే అంశంపై! కోర్టులో కేసు ఇంకా పరిష్కారం కాలేదు. మరి ఇప్పుడు ప్రభుత్వం , రిట్ పిటిషన్ వేసిన తెలుగుదేశం పార్టీ పరస్పర విరుద్ధంగా కోర్టులో వాదిస్తాయా? ఒక్క తెలుగుదేశం పార్టీయే కాకుండా మరో రాజకీయ పార్టీ సి.పి.ఐ. కూడా ఇదే అంశంపై వ్యాజ్యం వేసింది. ఇక్కడ సెకి సంస్థ కేంద్ర ప్రభుత్వ సంస్థ మాత్రమే. అది ఏ విదేశీ సంస్థో అయితే చంద్రబాబు గారు చెప్పినట్లు ప్రభుత్వ విశ్వసనీయత ప్రశ్నార్థకం అవుతుంది. రాష్ట్రంలో,కేంద్రంలో అధికారంలో భాగస్వాములుగా ఉన్న నేపథ్యంలో ఒప్పందం షరతులను సవరించి ధరలను హేతుబద్ధం చేసుకునే అవకాశం ఉంది. చంద్రబాబునాయుడు గారు విద్యుత్ సరఫరా సంస్థల వద్ద ప్రభుత్వ విశ్వసనీయతకు భంగం వాటిల్లరాదు, అందువలనే ఒప్పందంపై వెనుకకు పోలేము అని అంటున్నారు, మరి అంతకంటే ముఖ్యమైన ప్రజా విశ్వాసం మాటేమిటి? గత ప్రభుత్వంలో అవినీతి జరిగిందనే కదా ప్రజలు మీకు అధికారం ఇచ్చారు! చంద్రబాబునాయుడు గారు కూడా ఒప్పందంలో అవినీతి చోటు చేసుకుంది,జగన్ లడ్డూలా దొరికాడని యధాలాపంగా పత్రికా విలేఖరుల ముందు చెప్పారు! ఒప్పందంలో అవినీతి జరిగితే,అదే విషయం కోర్టులో రుజువు చేయగలిగితే ఒప్పందం షరతులే రద్దు అవుతాయి కదా? ఇంకా ప్రభుత్వం ఒప్పందం రద్దు చేసుకున్నందున పరిహారం చెల్లించాలన్న ప్రశ్నే ఉత్పన్నం కాదు కదా? ఒప్పందం యధావిధిగా కొనసాగిస్తే ప్రజల్లో ప్రభుత్వ ప్రతిష్ట దెబ్బతింటుంది అన్నది సుస్పష్టం. గతంలో కూడా చంద్రబాబునాయుడు గారు రాష్ట్రానికి ప్రత్యేక హోదా విషయంలో తప్పటడుగులు వేశారు. అదేమీ సంజీవని కాదని కేంద్రంతో అంటకాగి నంత కాలం చెప్పారు. ఆ తర్వాత ప్రత్యేక హోదా కావాలని, ధర్మపోరాటం అంటూ 2019లో ప్రజల ముందుకు వచ్చారు. ప్రజలు నమ్మలేదు,ఓటమి పాలయ్యారు! ఇప్పుడు ఒప్పందం సహేతుకంగా లేదు,ప్రజలపై అదనపు భారం పడుతుంది, ఒప్పందంలో ధరలు సవరించాలి అని కానీ,ఒప్పందాన్ని రద్దు చేయాలని కానీ న్యాయస్థానం తీర్పు ఇస్తే ప్రభుత్వ ప్రతిష్ట మంటగలుస్తుంది! న్యాయస్థానం పిటిషనర్లు కోరినా ఒప్పందం అమలు నిలుపుదల చేయలేదు. ఇప్పుడు ప్రభుత్వమే కనీసం తీర్పు వచ్చే వరకు అమలుని ఆపాలి! లేకుంటే ఇలాంటి అవకాశవాద రాజకీయాలు చేస్తే ప్రజా విశ్వాసం కోల్పోవడం ఖాయం!



గరిమెళ్ల రామకృష్ణ, .
7569972058

సూర్య
విజయవాడ
మంగళవారం
18 మార్చి 2025


# బిజినెస్

## కోండాపూర్ లో ఫెమినా ఫ్లాంట్ స్టూడియో సలూన్ & శిఖర క్లీనిక్స్

హైదరాబాద్ : బంజారాహిల్స్లో లగ్జరీ సలూన్ &ఎస్తెటిక్ క్లినిక్ ప్రారంభించి విశేష విజయాన్ని సాధించిన ఫెమినా ఫ్లాంట్ స్టూడియో సలూన్ & శిఖర క్లీనిక్స్ ఇప్పుడు హైదరాబాద్లోని కోండాపూర్ లో కొత్త బ్రాంచ్ తో విస్తరించింది. ఈ గ్రాండ్ లాంచ్ ఈవెంట్ కు "బేబీ" సినిమా ఫేమ్ దక్షిణాది సినీనటి వైష్ణవి చైతన్య చీఫ్ గెస్ట్ గా, ప్రముఖ నిర్మాత దిల్ రాజు భార్య వ్యాఘ రెడ్డి గెస్ట్ ఆఫ్ ఆనర్ గా విచ్చేసి ఈ వేడుకకు మరింత ప్రతిష్ట మరియు ఆకర్షణ ను అందించారు.
ఇండియా వ్యాప్తంగా 30ం బ్రాంచ్లతో ఫెమినా ఫ్లాంట్ స్టూడియో సలూన్స్ హెయిర్, స్కిన్, బాడీ కేర్ సేవల్లో కొత్త ప్రామాణికాలను నెలకొల్పింది. ఈ కోండాపూర్ లగ్జరీ సలూన్ %ం% ఎస్తెటిక్ క్లినిక్ ఈ సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ, అధునాతన అంతర్జాతీయ స్థాయి సౌందర్య %ం% వెల్నెస్ సేవలను అందిస్తోంది. ఈ సందర్భంగా చీఫ్ గెస్ట్ వైష్ణవి చైతన్య మాట్లాడుతూ ఫెమినా ఫ్లాంట్ స్టూడియో సలూన్ %ం% శిఖర క్లీనిక్స్ అందిస్తున్న విలాసవంతమైన సేవలు, అంతర్జాతీయ ప్రమాణాలు తనను ఎంతో ఆకట్టుకున్నాయని తెలిపారు. నేటి వేగంగా మారుతున్న జీవనశైలిలో సెల్ఫ్-కేర్ మరియు అధిక నాణ్యత గల బ్యూటీ ట్రీట్మెంట్స్ ప్రాముఖ్యతను గురించి ఆమె వివరించారు.గెస్ట్ ఆఫ్ ఆనర్ వ్యాఘ రెడ్డి కూడా ఈ బ్రాండ్ అధిక ప్రమాణాలతో అందించే సేవలను కొనియాడారు. ప్రతి కస్టమర్ ఇక్కడ వైవిధ్యమైన అనుభూతిని పొందేలా చేసే విధంగా ఫెమినా ఫ్లాంట్ శిఖర క్లీనిక్స్ తమ సేవలను అందిస్తున్నాయని ప్రశంసించారు.




## అప్రిలియా టువోనో 457 విడుదల




హైదరాబాద్: కొత్త అప్రిలియా టుయోనో జన్మించింది మరియు కొత్త తరాల మోటార్సైకిలిస్టులు - అక్కడ అత్యంత పరిజ్ఞానం మరియు మక్కువ కలిగిన వారిలో - స్వచ్ఛమైన వినోదానికి అంకితమైన కొత్త యంత్రం భారతదేశంలోకి వచ్చిందని తెలుసు. హైదరాబాద్లో జరిగిన ఒక ఉరుములతో కూడిన కార్యక్రమంలో, వెస్పా మరియు అప్రిలియా కోసం అధీకృత మోటోప్లెక్స్ అయిన ప్రీమియర్ ఆటోమొబైల్స్, హైదరాబాద్ మార్కెట్ కోసం అప్రిలియా టుయోనో 457ను విడుదల చేసింది. డొమెస్టిక్ 2 వీల్ బిజినెస్ పియాజియో వెహికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ అజయ్ రఘువంశీ మాట్లాడుతూ, "సెగ్మెంట్ డిస్రప్టర్ అప్రిలియా %=ా%457ను మేము ప్రవేశపెట్టిన ఒక సంవత్సరం తర్వాత, హైదరాబాద్కు అప్రిలియా టువోనో 457ను పరిచయం చేయడానికి మేము సంతోషిస్తున్నాము. %=ా%కి నగ్న తోబుట్టువుల కోసం చాలా విచారణలు జరిగాయి మరియు టువోనో 457 అనేది అద్భుతమైన, అడ్రినలిన్-నిండిన రైడ్ను అందించే హై-హ్యాండిల్బార్ స్పోర్ట్స్ బైక్లలో అత్యుత్తమ సంప్రదాయానికి తాజా వారసుడు. "మా అప్రిలియా స్కూటర్లు మరియు మోటార్ సైకిళ్లకు హైదరాబాద్ నుండి వస్తున్న స్పందన చాలా బాగుంది. టువోనో 457 హైదరాబాద్లోని బైకర్లను కూడా ఆకట్టుకుంటుందని నేను ఖచ్చితంగా అనుకుంటున్నాను అన్నారు.

## రెండు రోజుల ఉద్యోగుల సమ్మె
# 4 రోజులు బ్యాంకులు బంద్!




బ్యాంకు ఉద్యోగుల సమ్మె సైరెన్ మోగింది. ఈనెల 24, 25 తేదీల్లో బ్యాంకు ఉద్యోగులు సమ్మెకు దిగనున్నారు. అయితే ఈ రెండు రోజుల పాటు దేశవ్యాప్తంగా సమ్మె నిర్వహించనున్నట్లు బ్యాంక్ యూనియన్ల ఐక్య వేదిక య-ునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్-యూఎఫ్బీయూ తెలిపింది. ఉద్యోగుల సంస్థ కీలక డిమాండ్లపై ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ (ఐబిఏ)తో జరిగిన చర్చల్లో ఎటువంటి సానుకూల ఫలితం రాలేదని యుఎఫ్బియు తెలిపింది.

**ఐదు రోజుల పనిదినాలు..**

ఐబీఏతో జరిగిన సమావేశంలో యుఎఫ్బియు సభ్యులు అన్ని కేడర్లలో నియామకాలు, వారంలో ఐదు రోజుల పని విధానంతో సహా అనేక అంశాలు ఉన్నాయి. ఉద్యోగుల సమస్యలు ఎన్నో ఉన్నాయని, అవి పరిష్కారం కావడం లేదని నేషనల్ కాన్ఫెడరేషన్ ఆఫ్ బ్యాంక్ ఎంప్లాయీస్ ప్రధాన కార్యదర్శి ఎల్. చంద్రశేఖర్ అన్నారు. తొమ్మిది బ్యాంకు ఉద్యోగుల సంఘాల సమగ్ర సంస్థ అయిన యుఎఫ్బిఐ గతంలో ఈ డిమాండ్లపై సమ్మెకు పిలుపునిచ్చింది.

**ఏ డిమాండ్ల కోసం సమ్మె చేస్తున్నారు?**

ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఖాళీ పోస్టుల భర్తీ: ఉద్యోగులు, అధికారుల పోస్టులకు వెంటనే నియామకాలు చేపట్టాలి.
పనితీరు సమీక్ష, ప్రోత్సాహక పథకాలను ఉపసంహరించుకోండి: ఆర్థిక సేవల విభాగం జారీ చేసిన కొత్త మార్గదర్శకాలు ఉద్యోగ భద్రతకు ముప్పు కలిగిస్తున్నాయని యూనియన్లు చెబుతున్నాయి.
బ్యాంకుల పనితీరులో: ప్రభుత్వ బ్యాంకు బోర్డుల స్వయంప్రతిపత్తి ప్రభావితమవుతోందని యుఎఫ్బిఐ ఆరోపించింది.
గ్రాట్యుటీ చట్టంలో సవరణ: పరిమితిని రూ.25 లక్షలకు పెంచాలి. ప్రభుత్వ ఉద్యోగుల పథకంతో సమానంగా చేయాలి. ఆదాయపు పన్ను నుండి మినహాయించాలి. ఐబిఏకి సంబంధించిన మిగిలిన పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి.

**బ్యాంకులు వరుసగా 4 రోజులు బంద్:**

యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ ప్రకారం.. దేశవ్యాప్తంగా 9 బ్యాంకులు మార్చి 24, 25 తేదీలలో సమ్మెలో పాల్గొంటాయి. మార్చి 22వ తేదీ నాల్గవ శనివారం, మార్చి 23వ తేదీ ఆదివారం కాబట్టి బ్యాంకులు వం-ుసగా 4 రోజులు మూసి ఉంటాయి. మీరు ఏదైనా బ్యాంకు సంబంధిత పని చేయాల్సి వస్తే మార్చి 22 లోపు దాన్ని పూర్తి చేయాలి.
సామాన్య ప్రజలతో పాటు, చిన్న, పెద్ద వ్యాపారవేత్తలు కూడా సమస్యలను ఎదుర్కొంటున్నారు. బ్యాంకులు వరుసగా నాలుగు రోజులు మూసివేయడం వల్ల దేశం పెద్ద ఆర్థిక నష్టాన్ని చవిచూడటం ఖాయం. దీని కారణంగా ప్రభుత్వంతో పాటు సామాన్యుల పని కూడా ప్రభావితమవుతుంది. బ్యాంకుల నాలుగు రోజుల సమ్మె దేశంలో వ్యాపార కార్యకలాపాలపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది.
ప్రతిరోజూ వ్యాపారులు, సేవా ప్రదాతలు, కార్పొరేట్ సంస్థలు, పరిశ్రమలు, చిన్న వ్యాపారాలు, ఇతర రంగాలు బ్యాంకింగ్ వ్యవస్థను ఉపయోగిస్తున్నాయి. ఇది వారి బ్యాంకింగ్ కార్యకలాపాలపై చెడు ప్రభావం చూపుతుంది.
బ్యాంకులు మూసివేయడం వల్ల న్ఫ్టి ద్వారా లావాదేవీలు నిలిచిపోతాయి. దీని కారణంగా భారీ నష్టాలు సంభవించే అవకాశం ఉంది. ఈ సమ్మె కారణంగా చెక్కుల క్లియరెన్స్, ఏటీఎం పనితీరుతో సహా అనేక ముఖ్యమైన సేవలు ప్రభావితమవుతాయి.

# వైద్యరంగంలో అసలైన గేమ్ చేంజర్...

### ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ - క్యాన్సర్ చికిత్స కోసం తొలిసారి కాంటినెంటల్ ఆసుపత్రి వినియోగం

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇప్పుడీ పేరు ఓ అద్భుతం. ఈ సరికొత్త టెక్నాలజీ ప్రపంచాన్ని శాసించేందుకు సిద్ధమవుతోంది. ఆ రంగం ఈ రంగం అనే తేడా లేకుండా దాదాపు అన్ని రంగాల్లో ఏఐ వినియోగం అనివార్యంగా మారింది. ఓవైపు ఏఐతో లక్షలాది మంది ఉద్యోగాలు కోల్పోతారన్న వార్తలు వస్తున్నాయి. మరోవైపు ఏఐ టెక్నాలజీ సృష్టిస్తున్న వింతలు ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయి. పాటలు రాయడం, పాడడం, మ్యూజిక్ అందించడంలో ఇలా ఒక్కటేమిటి ఏఐ చేయలేని పని అంటూ ఏది లేదనే వరకు పరిస్థితులు వెళ్లాయి. కాగా వైద్య రం గంలో కూడా ఏఐ సరికొత్త ఒరరవడి సృష్టించడం ఖాయమని చెబుతున్నారు. వైద్యులకు కూడా సాధ్యంకాని వండర్స్ను ఏఐ క్రియేట్ చేస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మనిషికి క్యాన్సర్ వచ్చే విషయాన్ని ఏఐ అత్యంత కచ్చితంగా కొన్నేళ్ల ముందుగానే చెప్పేస్తుందని పరిశోధకులు చెబుతున్నారు. ఇందులో భాగంగానే పరిశోధనలు జరుగుతున్నాయి ఈ క్రమంలో దేశంలో తొలిసారిగా క్యన్సర్ చికిత్సలో ఏఐని వాడేపని ఆరంభించింది హైదరాబాద్ గచ్చిబౌలి కాంటినెంటల్ ఆసుపత్రి. సోమవారం ఈ ఏఐ టెక్నాలజీని ఆసుప్రతిలోని తన సిబ్బందితో కలసి ఆరంభించారు ఆసుప్రత్రి ఫౌండర్ చైర్మన్ డాక్టర్ గురు ఎన్ రెడ్డి. గత సంవత్సరం భారతదేశంలో మొట్టమొదటిసారిగా "కాంటినెంటల్ సెంటర్ ఫర్ ఎర్లీ డిటెక్షన్ అండ్ ట్రీట్మెంట్ ఫర్ క్యాన్సర్" ను స్థాపించామని, ఈ సంవత్సరం రొమ్ము క్యాన్సర్లు, ఊపిరితిత్తుల క్యాన్సర్లు మరియు ప్యాంక్రియాటిక్ క్యాన్సర్లను తొలిదశలోనే గుర్తించడం కోసం కృత్రిమ మేధస్సును ఏర్పాటు చేస్తున్నామన్నారు కాంటినెంటల్ హాస్పిటల్స్ వ్యవస్థాపకుడు మరియు ఛైర్మన్ డాక్టర్ గురు ఎన్ రెడ్డి. ఏఔ తో దాదాపు 5 సంవత్సరాల ముందుగానే క్యాన్సర్స్ ప్రమాదాన్ని గుర్తించవచ్చున్నారు. ఇది మొదటిసారిగా వైద్యంలో గేమ్ ఛేంజర్ అని, ఇది క్యాన్సర్ లేదా దాని ముందస్తు గుర్తింపు నుండి వేలాది మందిని రక్షించడంలో సహాయపడుతుందన్నారు. ఇది అనవసర మరణాలను నివారించడమే కాకుండా క్యాన్సర్ చికిత్సలలో లక్షల రూపాయలు ఆదా చేస్తుందని ఆయన పేర్కొన్నారు.
కాంటినెంటల్ హాస్పిటల్స్లో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాలను కలిగి ఉన్న మా రేడియాలజిస్టులు, మా ఐటీ సిబ్బంది అందరూ ఈ ఏఔ ఇంటిగ్రేషన్ను అమలు చేయడంలో పూర్తిగా శిక్షణపొందారు. ఇప్పటికే 1500 మందికి పైగా క్యాన్సర్ పేషెంట్స్ కు ఈ ఏఔ ఆధారిత ఇమేజింగ్ పరీక్షలను కూడా నిర్వహించారు.




ప్రొ. మదన్ పిలుతుల, డీన్, ఐఎస్ బి, హైదరాబాద్, వివిధ రంగాలలో ఏఐ సాంకేతికతలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని మరియు వైద్యశాస్త్రంలో ఇది గణనీయమైన ప్రభావం చూపుతుందని ఉద్ఘాటించారు. కాంటినెంటల్ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ గురు ఎన్ రెడ్డిని అభినందించిన ఐఎస్ బీ డీన్ మదన్ గారు. కొత్త సాంకేతికతలను ఎప్పటికప్పుడు అందిపుచ్చుకోవడంలో కాంటినెంటల్ హాస్పిటల్స్, దాని చైర్మన్ గురు ఎన్ రెడ్డి ముందువరసలో ఉంటారన్నారు.
ప్రొ . ఫణీంద్ర కె. యలవర్తి కంప్యూటేషనల్ మరియు డేటా సైన్సెస్ విభాగం , ఇండియన్ ఇన్ డిగ్రీ ఆఫ్ సైన్సెస్ బెంగళూరు మాట్లాడుతూకాంటినెంటల్ హాస్పిటల్స్కు చెందిన డాక్టర్ గురు ఎన్ రెడ్డిని ఇంత అధునాతన ఏఐ ఇమేజింగ్ టెక్నాలజీలను స్వీకరించినందుకు మరియు అలాంటి ప్రసిద్ధ సంస్థలకు సహకరించినందుకు ఫణీంద్రగారు అభినందించారు. ఏఐ ఇమేజింగ్లో శాస్త్రవేత్తగా మరియు ఈ పనికి దోహదపడిన ఆయన, ఖచ్చితత్వం, దోష రహిత మరియు వ్యక్తిగతీకరించిన వైద్యానికి దారితీసే సరైన అల్గారిథమ్లను అభివృద్ధి చేయడం ఎంత కష్టమో వివరించారు. అనేక ప్రపంచ సంస్థలతో కలిసి పనిచేసిన ఆయన.. దీని అమలులోని ఇబ్బందులను అర్థం చేసుకున్నారు, ఈ కార్యక్రమం చేపట్టిన డాక్టర్ రెడ్డి చొరవను ప్రశంసించారు.
చాట్ జిపిటి వెర్షన్ 3.5 వివిధ రకాల క్యాన్సర్కు ప్రాథమిక చికిత్స ఇవ్వగలుగుతుందని కనుగొన్నారు. క్యాన్సర్ మొదటి దశలోనే ఏఐ గుర్తిస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# హైటెక్ సిటీకి ఉచిత ఉబెర్ షటిల్ రైడ్ ఆరంభం

హైదరాబాద్ : హైటెక్ సిటీకి రోజువారీ ప్రయాణం మరింత మెరుగ్గా మారనుంది. మార్చి 17, 2025 నుండి, ఉబెర్ మూడు వారాల పాటు ఉబెర్ షటిల్లో ఉచిత రైడ్లను అందిస్తోంది, హైదరాబాద్లోని ప్రయాణికులు తెలివైన, సౌకర్యవంతమైన ప్రయాణ మార్గాన్ని పొందడంలో సహాయపడుతుంది.
ఉబెర్ షటిల్ అనేది రోజువారీ ప్రయాణ బస్సు సేవ, ప్రస్తుతం నగర ప్రయాణికులకు షేర్డ్ మాస్ మొబిలిటీ అవకాశాన్ని అందించడానికి హైదరాబాద్లో ప్రయోగాత్మకంగా నడప బడుతోంది. ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి మరియు ప్రైవేట్ వాహనాలపై ఆధారపడటాన్ని తగ్గించడానికి రూపొందించబడిన ఉబెర్ షటిల్, ముందే నిర్దేశించిన మార్గాల ద్వారా ప్రధాన నివాస ప్రాంతాలను ప్రధాన వ్యాపార ప్రాంతాలతో కలుపుతుంది. ఈ సేవ ఇప్పటికే ఢిల్లీ మరియు కోల్కతాలో విజయవంతంగా నడుస్తోంది, ఇక్కడ పదివేల మంది ప్రయాణికులు తమ రోజువారీ ప్రయాణం కోసం దీనిని ఆధారపడుతున్నారు.
అల్వాల్, అమీన్పూర్, బాచుపల్లి, నాంపల్లి, ఉప్పల్ మరియు వనస్థలిపురం నుండి అన్ని మార్గాలలో ఉచిత రైడ్లు అందుబాటులో ఉంటాయి, పరిమిత కాలం పాటు హైటెక్ సిటీ వచ్చి మరియు తిరిగి వెళ్తాయి.
" భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో హైదరాబాద్ ఒకటి. ఇక్కడ ట్రాఫిక్ రద్దీ అనేది ఒక సవాలుగా మారింది. షేర్డ్ మాస్ మొబిలిటీ దీనిని పరిష్కరించడంలో సహాయపడుతుందని మేము నమ్ముతున్నాము. మూడు వారాల పాటు ఉచిత ఉబర్ షటిల్ రైడ్లను అందించడం ద్వారా, ప్రయాణికులు ఉబెర్ షటిల్లో ఉబర్ యొక్క మాయాజాలాన్ని ప్రత్యక్షంగా అనుభవించాలని మేము కోరుకుంటున్నాము. ఎక్కువ మంది షేర్డ్ మొబిలిటీ అవకాశాలను ఎంచుకుని రోజువారీ ప్రయాణ అనుభవాన్ని మెరుగుపరుచుకుంటారని మేము ఆశిస్తున్నాము" అని అన్నారు.




# 'పీరియడ్ రెడీ' పై అవగాహన

రుతుక్రమ పరిశుభ్రతలో ప్రముఖ బ్రాండ్ అయిన స్టేఫ్రీ, రుతుక్రమ విద్యపై దృష్టి సారించి వేగంగా అభివృద్ధి చెందుతున్న స్టార్టప్ అయిన మెన్స్ట్రుపీడియాతో భాగస్వామ్యంలో ఒక ముఖ్యమైన మైలురాయిని వేడుక చేసుకుం టోంది. స్టేఫ్రీ మరియు మెన్స్ట్రుపీడియా కలిసి, పాఠశాలల్లో ఋతుక్రమ విద్యను అందించడానికి 10,000 మందికి పైగా ఉపాధ్యా యులకు శిక్షణ ఇచ్చాయి. ఋతుక్రమ ఆరోగ్యాన్ని బాగా అర్థం చేసుకునేందుకు, అంగీకరించేందుకు, సాధారణీకరించేందుకు, యువతుల భవిష్యత్తును సానుకూలంగా రూపొందించే వాతావరణాన్ని పెంపొందించడానికి పది లక్షల కంటే ఎక్కువ మంది బాలికలకు రుతుక్రమ పరిశుభ్రతపై అవగాహన కల్పించాయి.
2020లో స్టేఫ్రీ, యువతులు, ఉపాధ్యాయులకు రుతుక్రమ ఆరోగ్యం గురించి అవగాహన కల్పించడం మరియు దానితో ముడిపడి ఉన్న అపోహలను తొలగించడం లక్ష్యంగా మెన్స్ట్రుపీడియాతో కలిసి పనిచేసింది. దీర్ఘకాలిక మార్పును తీసుకు రావడానికి, గుణాత్మక ప్రభావాన్ని సృష్టించడానికి సమగ్ర విధానాన్ని తీసుకుంటూ, ఈ కార్యక్రమం ఉపాధ్యాయు లకు శిక్షణ ఇవ్వడం మరియు ఫెసిలిటేటర్లకు పీరియడ్స్ పై క్యాస్కేడ్ విద్యను అందించడం, సామాజిక నిషేధాలను పరిష్కరించడం అలాగే 9%-%15 సంవత్సరాల మధ్య బాలికలు, అబ్బాయిలకు పీరియడ్స్ చుట్టూ సానుకూల మనస్తత్వాన్ని పెంపొందించడానికి అవగాహన కల్పించడంపై దృష్టి పెడుతుంది. దీనికి జీవం పోస్తూ, మెన్స్ట్రుపీడియా కామిక్ పుస్తకాలను ఉపయోగిస్తుంది - యువతులను రుతుక్రమ పరిశుభ్రతతో పాటు యుక్తవయస్సు, సైకిల్ ట్రాకింగ్, పోషకాహారం, మరిన్నింటికి సంబంధించిన హార్మోన్ల మార్పులతో సహా కౌమార ఆరోగ్యం యొక్క ఇతర అంశాలపై నిమగ్నం చేయడానికి, అవగాహన కల్పించడానికి ఒక సృజనాత్మక మార్గం.
కెన్వ్యూ ఇండియా బిజినెస్ యూనిట్ హెడ్-ఎసెన్షియల్ హెల్త్ మరియు మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ మనోజ్ గాడ్గిల్ మాట్లాడుతూ, "చాలా మంది అమ్మాయిలకు పాఠశాలలోనే పీరియడ్స్ మొదలవుతాయి. వారి ప్రారం భ అనుభవాలు పీరియడ్స్ పట్ల వారి వైఖరిని ప్రభావితం చేస్తాయి. ఈ ప్రయాణంలో, మార్పు ఛాంపియన్గా ఒక టీచర్ పీరి యడ్స్ గురించి సానుకూల మనస్తత్వాన్ని సృష్టించడానికి, పీరియడ్స్ సంభాషణలను సాధారణీకరించడానికి జ్ఞానాన్ని వ్యాప్తి చేయడంలో కీలక పాత్ర పోషిస్తారు. మా బ్రాండ్ ఉద్దేశ్యంలో భాగంగా, ఏ అమ్మాయి కూడా తన పీరియడ్స్ గురించి భయం, సిగ్గు లేదా అసౌకర్యాన్ని అనుభవించని ప్రపంచాన్ని సృష్టించడానికి గాను పీరియడ్స్ సంభాషణలను సాధారణీకరించ డానికి స్టేఫ్రీ కట్టుబడి ఉంది. మెన్స్ట్రుపీడియాతో కలిసి, 10,000 మందికి పైగా ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం,10 లక్షల మంది కంటే ఎక్కువ మంది బాలికలను సానుకూలంగా ప్రభావితం చేయడం ద్వారా వారిని పీరియడ్స్కు సిద్ధం చేయడం మాకు సంతోషంగా ఉంది. ఈ మైలురాయి ఇటు ఒక తరగతి గదిలో, అటు సమాన భవిష్యత్తును రూపొందించే మా ప్రయాణంలో ఒక అర్థవంతమైన అడుగును



# లాభాలతో ముగిసిన మార్కెట్లు..
## 340 పాయింట్లు లాభపడిన సెన్సెక్స్..

గత కొన్ని వారాలుగా భారీగా నష్టపోయిన దేశీయ సూచీలు మళ్లీ లాభాల ట్రాక్ ఎక్కాయి. అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూల సంకేతాలు కూడా స్టాక్ మార్కెట్లకు కలిసి వచ్చాయి. దీంతో లాభాలతో ప్రారంభమైన సెన్సెక్స్, నిఫ్టీ రోజంతా లాభాల్లోనే కదలాడాయి.
అమెరికా ఆర్థిక విధానాలతో సతమతమై భారీగా నష్టపోయిన దేశీయ సూచీలు మళ్లీ లాభాల ట్రాక్ ఎక్కాయి. అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూల సంకేతాలు కూడా స్టాక్ మార్కెట్లకు కలిసి వచ్చాయి. దీంతో లాభాలతో ప్రారంభమైన సెన్సెక్స్, నిఫ్టీ రోజంతా లాభాల్లోనే కదలాడాయి. నిఫ్టీ మిడ్క్యాప్, స్మాల్ క్యాప్ ఇండెక్స్, బ్యాంక్ నిఫ్టీ కూడా లాభాలను ఆర్జించాయి
గత శుక్రవారం ముగింపు (73, 828)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం స్వల్ప లాభంతో ప్రారంభమైన సెన్సెక్స్ ఆ తర్వాత లాభాల్లోకి దూసుకెళ్లింది. ఒక దశలో దాదాపు 500 పాయింట్లు పెరిగి 74, 376 వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరుకుంది. 12 గంటల సమయంలో లాభాలను కోల్పోయినప్పటికీ చివరి గంటలో మళ్లీ కోలుకుంది. చివరకు సెన్సెక్స్ 314 పాయింట్ల లాభంతో 74, 169 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 111 పాయింట్ల లాభంతో 22, 508 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్లో ఐఈఎక్స్, ముత్తూట్ ఫైనాన్స్, యూపీఎల్, హుడ్కో షేర్లు లాభాలను ఆర్జించాయి. ట్యూబ్ ఇన్వెస్ట్మెంట్, ప్రెస్టేజ్ ఎస్టేట్, ఎల్టీఐ మైండ్ ట్రీ, ఏయూ స్మాల్ ఫైనాన్స్ షేర్లు నష్టాలను చవిచూశాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 336 పాయింట్లు ఎగబాకింది. బ్యాంక్ నిఫ్టీ 293 పాయింట్ల లాభంతో రోజును ముగించింది. డాలర్తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 86.80 గా ఉంది.




## టాటా ప్లే సౌత్ టాకీస్ 'యాక్టర్ స్పెషల్'




టాటా ప్లే సౌత్ టాకీస్ వరుస బ్లాక్బస్టర్లతో వేడిని పెంచుతోంది. ఈ మార్చి 15, సాయంత్రం 7 గంటలకు, యష్ అభిమానులు హార్ట్ ఎటాక్ 3తో అన్స్టాపబుల్ వినోదాన్ని వీక్షిస్తారు. అతని తీవ్రమైన నటనా నైపుణ్యాలు, అంకితభావంతో కూడిన శైలిని ఈ చిత్రం పునర్నిర్వచించింది. దీని తరువాత, మార్చి 16, సాయంత్రం 7 గంటలకు, శ్యామ్ సింగరాయ్ చిత్రంలో సాయి పల్లవి అద్భుతమైన కళాత్మకతలో ప్రదర్శనలో మైమరచిపోండి. ఇది నటిగా ఆమె అసమానమైన గాంభీర్యాన్ని, నటనా కౌశల్యాన్ని ప్రదర్శిస్తుంది. ఇవి రెండూ ఇద్దరు ఐకానిక్ స్టార్ల మిస్ చేయకూడని చిత్రాలు- టాటా ప్లే సౌత్ టాకీస్లో మాత్రమే వీక్షించండి!
డాక్టర్ సూరి దర్శకత్వం వహించిన 'హార్ట్ ఎటాక్ 3' అనే రొమాంటిక్ కామెడీ నిజానికి కన్నడ చిత్రం 'లక్కీ'కి డబ్బింగ్ వెర్షన్. తన బహుముఖ ప్రజ్ఞ, ఆకర్షణతో గుర్తింపు దక్కించుకున్న యష్, 'కేజీఎఫ్: చాప్టర్ 1 మరియు 2' వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరయ్యారు. తాను ప్రేమలో గెలుపొందేందుకు తనను తీరును మార్చుకునే లక్కీ పాత్రను 'హార్ట్ ఎటాక్ 3'లో తన ప్రత్యేకమైన శైలి, శక్తివంతమైన నటనను యశ్ ప్రదర్శించారు. రమ్యతో పాటు యష్ కూడా తమ చక్కని నటనను ప్రదర్శించారు. వారి కామెడీ టైమ్ మరియు రొమాంటిక్ అప్పీల్ను హైలైట్ చేశారు.
మరోవైపు, 'శ్యామ్ సింగరాయ్' అనేది పీరియాడికల్ యాక్షన్ రొమాంటిక్ డ్రామా. ఇందులో నాని సాయి పల్లవి మరియు కృతి శెట్టితో కలిసి ద్విపాత్రాభినయంలో నటించారు. 'ఫిదా' మరియు 'ప్రేమం' వంటి చిత్రాలలో ఆకర్షణీయమైన నటనకు పేరుగాంచిన సాయి పల్లవి, రోజీగా మారిన దేవదాసి మైత్రేయి పాత్రను పోషించడం ద్వారా కథనానికి మరింత గాఢత జోడిస్తుంది. 'శ్యామ్ సింగరాయ్'లో సాయి పల్లవి పోషించిన పాత్ర కేవలం ఆమె నటనా నైపుణ్యం మాత్రమే కాదు, ఆమె పాత్రలకు ప్రామాణికతను తీసుకురావడంలో కూడా ఆమె సామర్థ్యం గురించి చాటి చెబుతుంది. ఈ చిత్రంలో ఆమె నటనకు చక్కని అభినందనలను, విమర్శకుల నుంచి ప్రశంసలను అందుకుంది. 'శ్యామ్ సింగరాయ్'లో, పునర్జన్మ మరియు ప్రేమ కథకు ఆమె జీవం పోసింది. ఇది ప్రేక్షకులకు ఆకర్షణీయమైన వీక్షణగా మారింది.

## వేన్ స్టేట్ యూనివర్సిటీ తో కెఎల్ డీమ్డ్ వర్సిటీ భాగస్వామ్యం



ఉమ్మడి పరిశోధన మరియు విద్యా మార్పిడి కార్యక్రమాల ద్వారా ప్రపంచవ్యాప్తంగా విద్యా సహకారానికి తమ నిబద్ధతను మరింతగా పెంచుకుంటూ కెఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ, యుఎస్ఏ లోని వేన్ స్టేట్ యూనివర్సిటీతో ఒక అవగాహన ఒప్పందం పై సంతకం చేసింది. ఈ ఒప్పందం అంతర్జాతీయ భాగస్వామ్యాలను బలోపేతం చేయడంలో మరియు విద్యార్థులు, అధ్యాపకులకు విద్యా అవకాశాలను పెంచడంలో మరో ముందడుగును సూచిస్తుంది.విద్యా నైపుణ్యం మరియు పరిశోధన సహకారం కోసం ఉమ్మడి దృక్పథాన్ని బలోపేతం చేస్తూ, కెఎల్ డీమ్డ్-టు-బి యూనివర్సిటీ , వేన్ స్టేట్ యూనివర్సిటీ ప్రతినిధుల మధ్య ఈ అవగాహన ఒప్పందంపై సంతకాలు జరిగాయి. మెకానికల్ ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ నబిల్ చల్హౌబ్ మరియు వేన్ స్టేట్ యూనివర్శిటీ నుండి సివిల్ ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ లీలా మోహన్ రెడ్డి కూడా విద్యా వృద్ధి , ఆవిష్కరణలకు పరస్పర అవకాశాలను అన్వేషించడానికి చర్చలలో పాల్గొన్నారు.
ఈ భాగస్వామ్యం రెండు విశ్వవిద్యాలయాలలోని విద్యార్థులకు విద్యా అనుభవాన్ని మెరుగుపరచడానికి మరియు సంస్థల మధ్య బలమైన సంబంధాన్ని పెంపొందించడానికి రూపొందించబడింది. ఉమ్మడి పరిశోధన ప్రాజెక్టులు మరియు విద్యా మార్పిడిలలో పాల్గొనడం ద్వారా, విద్యార్థులు తమ తమ రంగాలలో విలువైన నైపుణ్యాలు , జ్ఞానాన్ని పొంది, ప్రపంచ కెరీర్ అవకాశాలకు సన్నద్ధం కాగలరు. అదనంగా, కెఎల్ విద్యార్థులు వేన్ స్టేట్ యూనివర్సిటీలో తమ చదువును కొనసాగించే అవకాశం ఉంటుంది. అదేవిధంగా, వేన్ స్టేట్ యూనివర్సిటీ విద్యార్థులు కెఎల్ యూనివర్సిటీలో విద్యా మార్పిడి కార్యక్రమాలలో పాల్గొనవచ్చు. ఈ భాగస్వామ్యం కోసం రెండు సంస్థలు కార్యాచరణను ఖరారు చేశాయి, ఇది వచ్చే సెమిస్టర్ నుండి అమలు చేయబడుతుందని భావిస్తున్నారు.
" ఈ సందర్భన మా అధ్యాపకులు మరియు విద్యార్థుల పరిశోధన సామర్థ్యాలను, మేధో వృద్ధిని గణనీయంగా సుసంపన్నం చేసింది. ఈ చర్చలు వివిధ పరిశోధనా రంగాలలో వేన్ స్టేట్ యూనివర్సిటీ యొక్క నైపుణ్యం గురించి విలువైన పరిజానంను అందించాయి, బహుళ విభాగాలలో బలమైన సహకార పరిశోధన భాగస్వామ్యానికి మార్గం సుగమం చేశాయి" అని కెఎల్ డీమ్డ్-టు-బి యూనివర్సిటీ (కెఎల్ఇఫ్)లో అంతర్జాతీయ సంబంధాల డీన్ డాక్టర్ ఎం. కిషోర్ బాబు అన్నారు.

## టాటా మోటార్స్ వాణిజ్య వాహనాల ధరల పెంపు

ముంబై : భారతదేశంలో అతిపెద్ద వాణిజ్య వాహన తయారీదారు టాటా మోటార్స్, ఈరోజు ఏప్రిల్ 1, 2025 నుండి అమలులోకి వచ్చే విధంగా దాని వాణిజ్య వాహన శ్రేణిలో 2% వరకు ధరల పెంపును ప్రకటించింది. ఇన్పుట్ ఖర్చుల పెరుగుదలను భర్తీ చేయడానికి ఈ ధరల పెరుగుదల ఉద్దేశించబడింది మరియు ఇది వ్యక్తిగత మోడల్ ఐ వేరియంట్ ప్రకారం మారుతుంది.
భారతదేశం, యుకె, యుఎస్ , ఇటలీ మరియు దక్షిణ కొరియాలో ఉన్న అత్యాధునిక డిజైన్ మరియు ఆర్ అంబ్ డి కేంద్రాల ద్వారా జెన్ నెక్స్ట్ కస్టమర్ల ఊహలను ఆకర్షించే కొత్త ఉత్పత్తులను తీసుకురావడానికి టాటా మోటార్స్ ప్రయత్నిస్తుంది. భవిష్యత్తు చలనశీలతకు అనుగుణంగా ఇంజనీరింగ్ మరియు సాంకేతికతతో కూడిన ఆటోమోటివ్ పరిష్కారాలపై దృష్టి సారించడం ద్వారా, కంపెనీ యొక్క ఆవిష్కరణ ప్రయత్నాలు స్థిరమైన మరియు అభివృద్ధి చెందుతున్న మార్కెట్ మరియు కస్టమర్ ఆకాంక్షలకు సరిపోయే మార్గదర్శక సాంకేతికతలను అభివృద్ధి చేయడంపై దృష్టి సారించాయి.


# జాబిల్లిపై త్వరలోనే అడుగుపెడతాం.. చంద్రయాన్-5పై ఇస్రో కీలక అప్‌డేట్

చంద్రునిపై ఇస్రో భవిష్యత్తులో చేపట్టబోయే పరిశోధనలపై ఇస్రో గుడ్ న్యూస్ ప్రకటించింది. చంద్రయాన్-4 లాంచింగ్ కాకముందే తర్వాత ప్రయోగం గురించి కీలక ప్రకటన వెలువరించింది. చంద్రునిపై అధ్యయనం చేయడానికి ప్రతిష్ఠాత్మకమైన చంద్రయాన్-5 మిషన్‌కు కేంద్రం ఆమోదం తెలిపినట్లు ఇస్రో చైర్మన్ వి.నారాయణన్ వెల్లడించారు. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయన గౌరవార్థం చెన్నైలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. చంద్రయాన్ ప్రయోగాలపై కీలక వివరాలు తెలిపారు. చంద్రయాన్-5 మిషన్‌కు కేంద్రం ఆమోదం తెలిపిందని.. జపాన్ సహకారంతో ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు చేపడుతున్నట్లు ప్రకటించారు.

**చంద్రయాన్-5 మిషన్ స్పెషాలిటీ ఏంటంటే :** చంద్రయాన్-5 ఇదివరకటి మిషన్‌ల కంటే అత్యంత ప్రత్యేకమైందని ఇస్రో చీఫ్ నారాయణన్ తెలిపారు. చంద్రుని ఉపరితలాన్ని అధ్యయనం చేయడానికి 2023లో ప్రయోగించిన చంద్రయాన్-3 25 కిలోల బరువున్న 'ప్రజ్ఞాన్' రోవర్‌ను మోసుకెళ్లగా.. చంద్రయాన్-5 ఏకంగా 250 కిలోల రోవర్‌ను మోసుకెళ్తుందని అన్నారు. మూడు రోజుల క్రితమే మాకు చంద్రయాన్-5 మిషన్‌కు కేంద్రం నుంచి ఆమోదం లభించిందని.. జపాన్‌తో కలిసి ఈ ప్రయోగం నిర్వహిస్తామని నారాయణన్ వెల్లడించారు.

**చంద్రయాన్-4 లాంచింగ్ అప్పుడే :** 2027లో చంద్రయాన్-4 మిషన్ ద్వారా చంద్రుని నుంచి సేకరించిన నమూనాలను భూమికి తీసుకురావాలని ఇస్రో లక్ష్యంగా పెట్టుకుంది. ఇస్రో భవిష్యత్తులో గగన్‌యాన్ సహా వివిధ ప్రాజెక్టులకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. భారతదేశం స్వంత అంతరిక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసుకోవడమూ ఈ మిషన్లలో ప్రధానమైనది.

**ఇస్రో చంద్రయాన్ ప్రయోగాలు :** చంద్రుని ఉపరితలాన్ని అధ్యయనం చేసేందుకు వరస చంద్రయాన్ ప్రయోగాలు చేపడుతోంది ఇస్రో. 2008లో తొలిసారి విజయవంతంగా ప్రయోగించిన చంద్రయాన్-1 చంద్రుని రసాయన, ఖనిజ, ఫోటో-జియోలాజిక్ మ్యాపింగ్‌ను తీసుకుంది. చంద్రయాన్-2 మిషన్ (2019) 98 శాతం విజయవంతమైంది. చివరి దశల్లో కేవలం రెండు శాతం అనుకున్న విధంగా సక్సెస్ కాకపోవడమే కారణం.




అయితే, ఇప్పటికీ చంద్రయాన్-2 లోని ఆన్‌బోర్డ్ హై రిజల్యూషన్ కెమెరా వందలాది చిత్రాలను పంపుతోందని ఇస్రో చీఫ్ నారాయణన్ స్వయంగా తెలిపారు. ఇక తర్వాత ప్రయోగించిన చంద్రయాన్-3 ప్రయోగం ఇస్రో సాధించిన చారిత్రాత్మక విజయం. ఆగస్టు 23, 2023న చంద్రుని దక్షిణ ధ్రువంపై ల్యాండర్ విక్రమ్ విజయవంతంగా 'సాఫ్ట్-ల్యాండింగ్' చేసి చంద్రయాన్-3 మిషన్‌ను విజయవంతం చేసింది ఇస్రో. చంద్రుని ఉపరితలంపై సురక్షితమైన ల్యాండింగ్, ఎండ్-టు-ఎండ్ సామర్థ్యాన్ని ప్రదర్శించడమే ఈ ప్రయోగ ఉద్దేశం.

# మా బంధం బలీయం


■ న్యూజిలాండ్ - భారత ప్రధానుల సంయుక్త ప్రకటన ■ రైసినా డైలాగ్ ఎడిషన్ 10కి ముఖ్య అతిథిగా కివీస్ ప్రధాని లక్సన్ ■ ద్వైపాక్షిక సంబంధాలు వివిధ రంగాలపై ఇరుదేశాలూ లోతైన చర్చలు ■ హిందూ మహాసముద్రంలో సముద్ర భద్రత కోసం కంబైన్డ్ టాస్క్ ఫోర్స్ ■ ద్వైపాక్షిక వాణిజ్యం మరియు పెట్టుబడుల సామర్థ్యం పెంపుకు ఆస్కారం



న్యూఢిల్లీః న్యూజిలాండ్ ప్రధాని భారత పర్యటన సందర్భం గా ప్రధాని మోడీ మాట్లాడారు. ు రైసినా డైలాగ్ ఎడిషన్ 10కి ముఖ్య అతిథిగా న్యూజిలాండ్ ప్రధాని హాజరయ్యారు. ప్రధాని మోడీ మాట్లాడుతూ... భారతదేశానికి వచ్చిన ప్రధానమంత్రి లక్సన్ మరియు ఆయన ప్రతినిధి బృందాన్ని నేను హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నాను. ప్రధానమంత్రి లక్సన్ కు భారతదేశంతో చాలా కాలంగా సంబంధం ఉంది. కొన్ని రోజుల క్రితం ఆయన ఆక్లాండ్లో హోలీ పండుగను ఎలా ఆనందదాయకంగా జరుపుకున్నారో మనమందరం చూశాము! న్యూజిలాండ్లో నివసిస్తున్న భారత సంతతికి చెందిన ప్రజల పట్ల ప్రధానమంత్రి లక్సన్కు ఉన్న అభిమానం, ఆయనతో పాటు ఒక పెద్ద సమాజ ప్రతినిధి బృందం భారతదేశానికి రావడం ద్వారా కూడా తెలుస్తుంది. ఈ సంవత్సరం రైసినా సంభాషణకు ముఖ్య అతిథిగా ఆయనలాంటి యువ, శక్తివంతమైన మరియు ప్రతిభావంతులైన నాయకుడు ఉండటం మాకు చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ సమయంలో ద్వైపాక్షిక సంబంధాల యొక్క వివిధ రంగాలపై లోతైన చర్చలు జరిపాము. మన రక్షణ మరియు భద్రతా సహకారాన్ని బలోపేతం చేయాలని మరియు సంస్థాగతీకరించాలని మేము నిర్ణయించుకున్నాము. ఉమ్మడి వ్యాయామాలు, శిక్షణ మరియు ఓడరేవు సందర్శనలతో పాటు, ద్వైపాక్షిక రక్షణ పరిశ్రమ సహకారం కోసం ఒక రోడ్మ్యాప్ అభివృద్ధి చేయబడుతుంది. హిందూ మహాసముద్రంలో సముద్ర భద్రత కోసం కంబైన్డ్ టాస్క్ ఫోర్స్-150లో మన నావికాదళాలు కలిసి పనిచేస్తున్నాయి. మరియు, న్యూజిలాండ్ నావికాదళ నౌక రెండు రోజుల్లో ముంబైలో ఓడరేవుకు వస్తున్నందుకు మేము సంతోషిస్తున్నామని అన్నారు. రెండు దేశాల మధ్య పరస్పర ప్రయోజనకరమైన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కోసం చర్చలు ప్రారంభించాలని మేము నిర్ణయించుకున్నాము. ఇది ద్వైపాక్షిక వాణిజ్యం మరియు పెట్టుబడుల సామర్థ్యాన్ని పెంచుతుంది. డైరీ, ఫుడ్ ప్రాసెసింగ్ మరియు ఫార్మా వంటి రంగాలలో పరస్పర సహకారం మరియు పెట్టుబడులను ప్రోత్సహించాలి. పునరుత్పాదక ఇంధనం మరియు క్రిటికల్ మినరల్స్ రంగాలలో పరస్పర సహకారానికి మేము ప్రాధాన్యత ఇచ్చాము. అటవీ మరియు ఉద్యానవన రంగంలో ఉమ్మడి పని జరుగుతుంది. ప్రధానమంత్రితో పాటు వచ్చే పెద్ద వ్యాపార ప్రతినిధి బృందం భారతదేశంలోని కొత్త అవకాశాలను అన్వేషించడానికి మరియు అర్థం చేసుకోవడానికి అవకాశం లభిస్తుందని నేను విశ్వసిస్తున్నానని మోడీ అన్నారు.

క్రికెట్, హాకీ లేదా పర్వతారోహణ అయినా, రెండు దేశాలు క్రీడలలో దీర్ఘకాలిక బంధాన్ని పంచుకుంటాయి. క్రీడా శిక్షణ, ఆటగాళ్ల మార్పిడి మరియు క్రీడా శాస్త్రం, మనస్తత్వశాస్త్రం మరియు వైద్యం వంటి రంగాలలో సహకారాన్ని బలోపేతం చేయడానికి మేము అంగీకరించాము. 2026 లో మన రెండు దేశాల మధ్య 100 సంవత్సరాల క్రీడా సంబంధాలను జరుపుకోవాలని మేము నిర్ణయించుకున్నాము.

న్యూజిలాండ్లో నివసిస్తున్న భారతీయ సమాజం దేశ సామాజిక మరియు ఆర్థిక అభివృద్ధికి విలువైన సహకారాన్ని అందిస్తోంది. నైపుణ్యం కలిగిన కార్మికుల కదలికను సులభతరం చేయడానికి మరియు అక్రమ వలసలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడానికి ఒక ఒప్పందంపై త్వరగా పనిచేయడానికి మేము అంగీకరించాము. UPI కనెక్టివిటీని మెరుగుపరచడం, డిజిటల్



లావాదేవీలను ప్రోత్సహించడం మరియు పర్యాటకాన్ని పెంచడంపై కూడా మేము దృష్టి పెడతాము. విద్యా రంగంలో మా సంబంధాలు చాలా కాలంగా ఉన్నాయి మరియు భారతదేశంలో క్యాంపస్లను స్థాపించమని న్యూజిలాండ్ విశ్వవిద్యాలయాలను మేము ఆహ్వానిస్తున్నాము.

ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మేము ఐక్యంగా ఉన్నాము. అది మార్చి 15, 2019 నాటి క్రైస్ట్చర్చ్ ఉగ్రవాద దాడి అయినా లేదా నవంబర్ 26, 2008 నాటి ముంబై దాడి అయినా, ఏ రూపంలోనైనా ఉగ్రవాదం ఆమోదయోగ్యం కాదు. అటువంటి దాడులకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఉగ్రవాదం, వేర్పాటువాదం మరియు తీవ్రవాద శక్తులను ఎదుర్కోవడంలో మేము సహకరిస్తూనే ఉంటాము. ఈ విషయంలో, న్యూజిలాండ్లోని కొన్ని చట్టవిరుద్ధ శక్తులు చేసే భారత వ్యతిరేక కార్యకలాపాల గురించి మా ఆందోళనలను కూడా మేము పంచుకున్నాము. అటువంటి చట్టవిరుద్ధ శక్తులకు వ్యతిరేకంగా న్యూజిలాండ్ ప్రభుత్వం నుండి పూర్తి సహకారాన్ని మేము పొందుతూనే ఉంటామని మేము విశ్వసిస్తున్నాము.


మేము ఇద్దరూ స్వేచ్ఛాయుతమైన, బహిరంగ, సురక్షితమైన మరియు సంపన్నమైన ఇండో-పసిఫిక్కు మద్దతు ఇస్తాము. విస్తరణవాదం కాదు, అభివృద్ధి విధానాన్ని మేము నమ్ముతాము. ఇండో-పసిఫిక్ మహాసముద్ర చొరవలో న్యూజిలాండ్ చేరడాన్ని మేము స్వాగతిస్తున్నాము. అంతర్జాతీయ సౌర కూటమిలో సభ్యత్వం పొందిన తర్వాత, పిడిఆర్ఐలో చేరినందుకు న్యూజిలాండ్ను కూడా మేము అభినందిస్తున్నాము. చివరగా, రగ్బీ భాషలో చెప్పాలంటే, మా సంబంధంలో ఉజ్వల భవిష్యత్తు కోసం మేమిద్దరం "ముందుకు రావడానికి" సిద్ధంగా ఉన్నామని నేను చెబుతాను. మేము కలిసి ముందుకు వచ్చి ఉజ్వల భాగస్వామ్యం కోసం బాధ్యత తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నాము! మరియు, మా భాగస్వామ్యం రెండు దేశాల ప్రజలకు మ్యాచ్ విన్నింగ్ భాగస్వామ్యంగా నిరూపించబడుతుందని నేను విశ్వసిస్తున్నానని ప్రధాని మోడీ అన్నారు.

## కేంద్ర ప్రభుత్వంపై ఢిల్లీ విమానాశ్రయం దావా



ఢిల్లీ : కేంద్ర ప్రభుత్వంపై ఢిల్లీ విమానాశ్రయం దావా వేసింది. రక్షణశాఖకు చెందిన విమానాశ్రయంలోకి వాణిజ్య విమానాలను అనుమతించడాన్ని సవాల్ చేస్తూ జీఎంఆర్ సంస్థ దావా వేసినట్లు తెలిపింది. గాజియా బాద్ విమానా శ్రయంలోకి వాణిజ్య విమానాలను అనుమతిస్తే ఢిల్లీ విమానాశ్రయం ఆర్థికంగా నష్టపోతుందని ఆరోపిస్తూ.. మార్చి 10న న్యాయస్థానంలో దావా దాఖలు చేసినట్లు పేర్కొంది.ప్రయాణికుల రద్దీ ఎక్కువగా లేకపోతే ఒక విమానా శ్రయానికి, మరో విమానాశ్రయానికి మధ్య 150 కి.మీ దూరం ఉండాలనే నిబంధనలను ప్రభుత్వం ఉల్లంఘించిందని అధికారులు దావాలో పేర్కొన్నారు. ఢిల్లీ ఎయిర్-పోర్ట్‌కు దాదాపు 30 కి.మీ దూరంలో ఉన్న హిండన్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ నుంచి కొనసాగుతున్న ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమాన సర్వీసులకు ఇచ్చిన అనుమతిని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని కోర్టును కోరారు. కాగా ఈ విషయంపై భారత విమానయాన మంత్రిత్వ శాఖ స్పందించాల్సి ఉంది.ప్రపంచంలోని అత్యంత రద్దీ గల విమానాశ్రయాల్లో ఢిల్లీ విమానాశ్రయం ఒకటి. గతేడాది దాదాపు 73.6 మిలియన్ల మంది ప్రయాణికులు దీనిని ఉపయోగించారు. అయితే ప్రభుత్వ రుసుములు పెరగడం వల్ల దాదాపు 21 మిలియన్ డాలర్లు నష్టపోయింది. ఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయాల యాజమాన్యంలో జీఎంఆర్‌కు మెజారిటీ వాటా ఉంది.

## రాజ్‌నాథ్ సింగ్‌తో అమెరికా ఇంటెల్ చీఫ్ తులసీ గబ్బర్డ్ భేటీ



న్యూఢిల్లీ: కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో అమెరికా నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ తులసి గబ్బర్డ్ సోమవారం నాడు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఇరుదేశాల మధ్య రక్షణ, భద్రతా సహకారం బలోపేతంపై చర్చించారు. ఒక రక్షణ ఒప్పందపైన కూడా చర్చలు జరిగినట్లు తెలుస్తోంది. తులసి గబ్బర్డ్‌తో సమావేశమైన విషయాన్ని సామాజిక మాధ్యం 'ఎక్స్'లో రాజ్‌నాథ్ సింగ్ షేర్ చేశారు. రక్షణ, సమాచార షేరింగ్‌తో పాటు, ఇండియా-యూఎస్ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు సమావేశంలో ఉభయులూ చర్చించినట్లు చెప్పారు. ట్రంప్ రెండో విడత కార్యవర్గంలోని సీనియర్ స్థాయి అధికారి భారత్ పర్యటించడం ఇది మొదటిసారి. రెండున్నర రోజుల పర్యటనలో భాగంగా ఆదివారంనాడు న్యూఢిల్లీకి వచ్చిన ఆమె గ్లోబల్ ఇంటెలిజెన్స్ కాంక్లేవ్‌లూ కూడా పాల్గొన్నారు. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోబల్‌తోనూ ఆదివారం సాయంత్రం గబ్బర్డ్ సమావేశమయ్యారు. భారత్, అమెరికా మధ్య భద్రతారంగంలో బంధాన్ని బలోపేతం చోసుకోవడంతో ఉభయులూ చర్చించారు. ఇండో-పసిఫిక్, ఖలిస్థానీ ఉగ్రవాదం వంటి అంశాలు కూడా చర్చించినట్టు సమాచారం.

## ప్రధాని మోదీతో తులసీ గబ్బార్డ్ భేటీ



ఇంటర్నెట్ డెస్క్: భారత పర్యటనలో ఉన్న అమెరికా నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ తులసీ గబ్బార్డ్.. ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఉగ్రవాదం, సైబర్ సెక్యూరిటీ వంటి ముప్పును ఎదుర్కోవడంలో సహకారం పెంపొందించే మార్గాలపై చర్చించినట్లు సమాచారం. సమావేశం సందర్భంగా గబ్బార్డ్‌కు మోదీ గంగా జలం అందజేయగా.. మోదీకి ఆమె రుద్రాక్ష మాల బహూకరించారు. గడిచిన రెండు నెలల్లో ప్రధాని మోదీతో గబ్బార్డ్ రెండోసారి భేటీ కావడం గమనార్హం.

అంతకుముందు రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో గబ్బార్డ్ సమావేశమయ్యారు. నిఘా సమాచారాన్ని పంచుకోవడంతోపాటు భారత్-అమెరికా భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంపై చర్చించారు. ఖలిస్థానీ ఉగ్ర సంస్థ సిక్కు ఫర్ జస్టిస్‌తో పాటు దాని వ్యవస్థాపకుడు గురుపత్వంత్ సింగ్ పన్నూపైనా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా రాజ్‌నాథ్ కోరారు. అనంతరం జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్‌తో తులసీ గబ్బార్డ్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు.

## బీసీ రిజర్వేషన్ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం

■ విద్యా, ఉద్యోగ నియామకాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పెంచుతూ బిల్లు ■ స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లుకు ఆమోదం



తెలంగాణ: బీసీ రిజర్వేషన్ బిల్లులకు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. విద్య, ఉద్యోగ నియామకాల్లో బీసీలకు 42 శాతం రిజ్వరేషన్లు కల్పించేలా బిల్లును కాంగ్రెస్ ప్రభుత్వం రూపొందించింది. అలాగే, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లుకు ఆమోద ముద్ర పడింది. ఈ సందర్భంగా బీసీ అండ్ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. బీసీ బిల్లు దేశానికే రోల్ మోడల్ అవుతుందన్నారు. ఇక, బీసీ బిల్లుపై అసెంబ్లీలో చర్చ సందర్భంగా మాట్లాడిన ఆయన.. స్థానిక సంస్థలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు కల్పించడం ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది.

ఈ నిర్ణయం దేశానికే ఒక ఆదర్శం అన్నారు. ఇక, బ్యాక్ వర్డ్ క్లాస్ అంటే సమాజానికి బ్యాక్‌బోన్ అని పేర్కొన్నారు. బీసీ బిల్లును పక్కాగా రూపొందించాం.. బీసీ బిల్లుపై 15 మంది మాట్లాడారు.. అసెంబ్లీలో బీసీ బిల్లుపై సమగ్రంగా చర్చ జరిగింది.. బీసీ బిల్లుకు మతమపరమైన రంగు పూయొద్దని కోరారు. బీసీ బిల్లుకు న్యాయపరమైన చిక్కులు రాకపోవచ్చని మంత్రి పొన్నం పేర్కొన్నారు.

కాగా, తెలంగాణ అసెంబ్లీ రేపటికి వాయిదా పడింది. ఈ సందర్భంగా రేపు ఉదయం అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కలను బీసీ ఎమ్మెల్యేలు కలవనున్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లుకు సభ ఆమోదం తెలిపిన సందర్భంగా సీఎంకి ప్రత్యేకంగా ధన్యవాదాలు చెప్పనున్నారు బీసీ ఎమ్మెల్యేలు.

## మోదీ 'సానుకూల' వ్యాఖ్యలు అభినందనీయం

■ భారత్-చైనా సంబంధాలపై పరస్పర సహకారం ■ ఇరుదేశాల విజయానికి దోహదపడుతుందం ఖాయం : చైనా విదేశాంగశాఖ అధికార ప్రతినిధి మావో నింగ్




బీజింగ్: భారత్-చైనాల మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఉండాలని కోరుకుంటు న్నట్లు ప్రధాని మోదీ చెప్పడంపై అగ్రరాజ్యం చైనా స్పందించింది. మోదీ సానుకూల వ్యాఖ్యలు అభినందనీయమని, పరస్పర సహకారం ఇరుదేశాల విజయానికి దోహదపడుతుందని పేర్కొంది. అమెరికాకు చెందిన లెక్స్ ఫ్రిడ్మన్ పాడ్కాస్ట్లో భారత్-చైనా సంబంధాలపై మోదీ సానుకూలంగా మాట్లాడిన నేపథ్యంలో చైనా ఈ విధంగా స్పందించింది.

"గతేడాది అక్టోబర్ లో రష్యాలోని కజాన్లో ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్పింగ్ ల భేటీ.. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపడటంతో పాటు వ్యూహాత్మక మార్గదర్శకత్వానికి దోహదం చేసింది. శతాబ్దాల చర్చల చరిత్రలో రెండు దేశాలు స్నేహపూర్వక సంప్రదింపులు కొనసాగించాయి. ఒకదాని నుంచి మరొకటి నేర్చుకుంటూ మానవ నాగరికత, పురోగతికి కృషి చేశాయి. అభివృద్ధి చెందుతున్న రెండు అతిపెద్ద దేశాలుగా ఉన్న చైనా, భారత్లు.. పరస్పరం సహకారంతో అభివృద్ధిపథంలో దూసుకెళుతున్నాయి" అని చైనా విదేశాంగశాఖ అధికార ప్రతినిధి మావో నింగ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇరు దేశాధినేతల ఉమ్మడి లక్ష్యాలకు అనుగుణంగా భారత్తో కలిసి పనిచేసేందుకు చైనా సిద్ధంగా ఉందన్న విషయాన్ని ఆమె మరోసారి గుర్తుచేశారు.

ఫ్రిడ్మన్ పాడ్ కాస్ట్ లో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. భారత్-చైనాల మధ్య వైరుద్ధ్యాల పరిష్కారానికి చర్చలకే మొగ్గు చూపుతానని పేర్కొన్న సంగతి తెలిసిందే. వాస్తవాధీన రేఖ వెంట 2020 ముందునాటి పరిస్థితులను నెలకొల్పేందుకు రెండు దేశాలు కృషి చేస్తున్నాయని చెప్పారు. ఇరు దేశాల మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఉండాలని కోరుకుంటున్నామని, అది ఘర్షణకు దారి తీయరాదని వ్యాఖ్యానించారు.

## ఈశాన్య రాష్ట్రాల్లో కొత్త 'నేర'చట్టాల అమలుపై అమిత్ షా సమీక్ష



గువాహటి/కోక్రాఝూర్: కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన మూడు నేర న్యాయ చట్టాలు 8 ఈశాన్య రాష్ట్రాల్లో అమలు జరుగుతున్న తీరును కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆదివారం సమీక్షించారు. భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్), భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), భారతీయ సాక్ష్య అధీనియం (బీఎస్ఏ) చట్టాల అమలుపై ఆయా రాష్ట్రాలు హోంమంత్రి సమక్షంలో ప్రెజెంటేషను ఇచ్చాయి. కొత్త నేర న్యాయ చట్టాలపై అస్సాం ప్రభుత్వం ప్రచురించిన పుస్తకాన్ని ఈ సందర్భంగా అమిత్ షా ఆవిష్కరించారు. 7 రాష్ట్రాల ముఖ్యమంత్రులు హిమంత బిశ్వశర్మ (అస్సాం), కాన్రాడ్ కె.సంగ్మా (మేఘాలయ), నెఫ్యూ రియో (నాగాలాండ్), పేమా ఖండూ (అరుణాచల్ ప్రదేశ్), మాణిక్ సాహా (త్రిపుర), లాల్దుహోమా (మిజోరం), ప్రేమ్‌సింగ్ తమాంగ్ (సిక్కిం)తోపాటు చీఫ్ సెక్రటరీలు, అయిదుగురు డీజీపీలు, కేంద్రం నుంచి పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. మణిపుర్‌లో రాష్ట్రపతి పాలన ఉన్నందున ఆ రాష్ట్రం నుంచి గవర్నర్ అజయ్‌కుమార్ భల్లా విచ్చేశారు.


**బోడో ఒప్పందాన్ని ఎగతాళి చేసిన కాంగ్రెస్ :** అస్సాం ప్రాంతానికి శాంతిని, ప్రగతిని తీసుకొచ్చిన బోడో ఒప్పందాన్ని కాంగ్రెస్ పార్టీ ఎగతాళి చేసిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. బోడోల్యాండ్ టెరిటోరియల్ రీజియన్ (బీటీఆర్) యువత చేతిలో ఇపుడు తుపాకులకు బదులుగా త్రివర్ణ పతాకం ఉందన్నారు. 2020 జనవరిలో ఒప్పందంపై సంతకం చేయడం వల్లే ఇది సాధ్యమైనట్లు తెలిపారు. కోక్రాఝూర్ జిల్లాలోని డాట్మాలో ఆదివారం 'ఆల్ బోడో స్టూడెంట్స్ యూనియన్' (ఏబీఎస్‌యూ) 57వ వార్షిక సమావేశంలో అమిత్ షా మాట్లాడారు.

## యునెస్కో తాత్కాలిక జాబితాలో మరో 6 ప్రదేశాలు

■ యునెస్కో ప్రపంచ వారసత్వ హోదా తాత్కాలిక జాబితాలో మరో 6 ప్రదేశాలు ■ తెలంగాణలోని ముడుమాల్‌లో ఉన్న నిలువురాళ్లకు చోటు ■ మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్‌లోని బుందేలాల రాజభవ కోటలకు చోటు ■ లోక్ సభలో తెలిపిన మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్

పంచ వారసత్వ హోదా తాత్కాలిక జాబితాలో మరో 6 ప్రదేశాలు చేరాయి. అందులో తెలంగాణలోని నారాయణపేట జిల్లా ముడుమాల్‌లో ఉన్న నిలువురాళ్లకు చోటు దక్కింది. అంతేకాకుండా.. మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్‌లోని బుండేలాల రాజభవన కోటలు సహా ఆరు ప్రదేశాలను యునెస్కో ప్రపంచ వారసత్వ కేంద్రం భారతదేశ తాత్కాలిక జాబితాలో చేర్చిందని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ సోమవారం తెలిపారు. ఈ ఏడాది భారత్ చేర్చిన జాబితాలో చత్తీస్‌గఢ్‌లోని కంగెర్ వ్యాలీ నేషనల్ పార్క్, తెలంగాణలోని ముడుమాల్ మెగాలితిక్ మెన్హిర్స్, పలు రాష్ట్రాల్లోని అశోకుడి శాసన స్థలాలు, మౌర్య రూట్స్, పలు రాష్ట్రాల్లోని చౌసత్ యోగిని దేవాలయాలు, ఉత్తర భారతంలోని గుప్తుల దేవాలయాలు, మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్‌లలోని బుందేలాల రాజభవనాలు, కోటలు ఉన్నాయని మంత్రి షెకావత్ లోక్‌సభలో తెలిపారు. పూరీ జగన్నాథ రథయాత్రను యునెస్కో యొక్క అసంపూర్ణ సాంస్కృతిక వారసత్వ జాబితాలో చేర్చడానికి చొరవ తీసుకోవాలని బిజెపి ఎంపి సంబిత్ పాత్ర చేసిన సూచనకు సమాధానమిస్తూ షెకావత్ ఈ విషయాన్ని వెల్లడించారు.

కాగా.. వీటిని మార్చి 7న తాత్కాలిక జాబితాలో చేర్చినట్లు యునెస్కోలోని భారత శాశ్వత ప్రతినిధి బృందం ఎక్స్‌లో తెలిపింది. ప్రపంచ వారసత్వ జాబితాలో చేర్చబడేందుకు ఆ ప్రదేశం ప్రపంచ వారసత్వ కేంద్రం తాత్కాలిక




జాబితాలో ఉండడం అవసరం. ఈ చేర్పులతో భారతదేశం మొత్తం 62 ప్రదేశాలను యునెస్కో నామినేషన్ కోసం తాత్కాలిక జాబితాను కలిగి ఉంది. ప్రస్తుతం భారతదేశం నుండి మొత్తం 43 ఆస్తులు యునెస్కో ప్రపంచ వారసత్వ జాబితాలో చేర్చారు. వాటిలో 35 సాంస్కృతిక, 7 సహజ, ఒకటి మిశ్రమ వర్గం ఆస్తులు ఉన్నాయి. భారతదేశం 2024లో మొదటిసారిగా ప్రపంచ వారసత్వ కమిటీ సమావేశాన్ని నిర్వహించింది. ఈ సమావేశంలో అస్సాంలోని అహోం రాజవంశం యొక్క మట్టిదిబ్బ-ఖనన వ్యవస్థ అయిన మోయిదమ్స్‌కు యునెస్కో ట్యాగ్ లభించింది.

## ఐదేళ్లలో రూ.400 కోట్ల పన్నులు చెల్లించాం



శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ గత ఐదు సంవత్సరాలలో ప్రభుత్వానికి దాదాపు రూ.400 కోట్ల పన్నులు చెల్లించినట్లు వెల్లడించింది. ఫిబ్రవరి 5, 2020-ఫిబ్రవరి 5,2025 మధ్య చెల్లించినట్లు ట్రస్ట్ కార్యదర్శి చంపత్ రాయ్ వెల్లడించారు. చెల్లించిన మొత్తం పన్నులో రూ.270 కోట్లు వస్తువులు మరియు సేవల పన్ను (జిఎస్‌టి)కింద.. మిగిలిన రూ.130 కోట్లు వివిధ ఇతర పన్నుల కింద చెల్లించినట్లు తెలిపారు. ఆలయ నిర్మాణం తర్వాత అయోధ్యను సందర్శించే భక్తుల సంఖ్య గణనీయంగా పెరగడమే ఈ ఆర్థిక పెరుగుదలకు కారణమని రాయ్ పేర్కొన్నారు. అయోధ్య రామాలయం ప్రధాన మత పర్యాటక కేంద్రంగా అవతరించిందని.. భక్తులు, సందర్శకుల సంఖ్య 10 రెట్లు పెరిగిందని చంపత్ రాయ్ తెలిపారు. భక్తులు, పర్యాటకుల రాకతో స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరిగాయని పేర్కొన్నారు. మహా కుంభమేళా సందర్భంగా సుమారు 1.26 కోట్ల మంది భక్తులు బాల రాముడిని దర్శించుకున్నారని ఆయన చెప్పారు. గత ఏడాదిలో అయోధ్యకు 16 కోట్ల మంది వచ్చారని.. ప్రత్యేకంగా 5 కోట్ల మంది భక్తులు రామాలయాన్ని సందర్శించారని రాయ్ వెల్లడించారు. రామమందిర ట్రస్ట్ యొక్క ఆర్థిక లావాదేవీలు పారదర్శకంగా ఉంటాయని.. కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ అధికారులు క్రమం తప్పకుండా ఆడిట్ చేస్తారని రాయ్ తెలిపారు. రామాలయ ప్రతిష్ట దేశ మత, సాంస్కృతిక రంగంలో ఒక చారిత్రాత్మక ఘట్టంగా నిలిచింది. గర్భగుడి, ఆలయం యొక్క మొదటి అంతస్తు జనవరి 2024లో పూర్తయ్యాయి. 2024 జనవరి 22న బాల రాముడి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు.

## కేంద్ర ప్రభుత్వం ప్రజలను దోచుకుంటోంది: ఖర్గే



ఢిల్లీ: కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే కేంద్ర ప్రభుత్వంపై మరోసారి విరుచుకుపడ్డారు. ముడి చమురు ధరలు తగ్గుముఖం పట్టినప్పటికీ.. దాని ప్రయోజనాలను ప్రజలకు చేరవేయడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ముడి చమురు ధరలు 42 నెలల కనిష్ఠ స్థాయికి చేరుకున్నాయని పలు మీడియా సంస్థలు వెల్లడించిన నివేదికలను ఉటంకించారు. భాజపా ప్రభుత్వం ఇంకెన్నాళ్లు ప్రజల నుంచి వసూళ్లకు పాల్పడుతూ, వారిని దోచుకుంటుందని ప్రశ్నించారు. "ముడి చమురు ధరలు నిరంతరం తగ్గుతూనే ఉన్నాయి. పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గట్లేదు. మే 2014 నుంచి సుమారు 34 శాతం తగ్గాయి. పదేళ్లలో కేంద్ర ప్రభుత్వం రూ.36 లక్షల కోట్ల పన్ను వసూలు చేసింది. పెరుగుతున్న ద్రవ్యోల్బణం కారణంగా ప్రజలు కన్నీరు పెట్టుకుంటున్నారు. ఇంకా ఈ దోపిడీ ఎంతకాలం కొనసాగుతుంది" అని ఖర్గే సోషల్ మీడియా వేదికగా ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం త్వరలో అమల్లోకి తేనున్న లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన (Delimitation) అంశంపై మాట్లాడుతూ.. కేంద్రం దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్తోందని అన్నారు. దేశ వనరులు, పాలనలో అన్ని రాష్ట్రాలకు సమన్యాయం ఉండాలని పేర్కొన్నారు. "జనాభా ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన చేయడం వల్ల దక్షిణాదిలో ఎమ్మెల్యే సీట్ల సంఖ్య తగ్గే అవకాశం ఉంది. కానీ ఉత్తరాదిలో వాటి సంఖ్య పెరుగుతుంది. దీని వల్ల దేశంలో సమన్యాయం లేకుండా పోతుంది. కాబట్టి అటువంటివి జరగకుండా సామాజిక సమానత్వం కోసం అందరు కలిసికట్టుగా పోరాడాలి" అని ఖర్గే పిలుపునిచ్చారు.



# జాతి ప్రయోజనాలే సర్వోన్నతం

### గ్లోబల్ శక్తిగా ఎదుగుతోన్న భారత దేశం

### లెక్స్ ఫ్రిడ్‌మాన్ పాడ్‌కాస్ట్ ముఖాముఖిలో ప్రధాని మోడీ

**అమెరికాకు చెందిన ప్రముఖ పాడ్ కాస్టర్, కంప్యుటర్ శాస్త్రవేత్త లెక్స్ ఫ్రిడ్మాన్ మోదితో తాజాగా ఇంటర్వ్యూ చేసారు. ఈ ఇంటర్వ్యూలో ప్రధానమంత్రి మోదీ పలు అంశాలపై తన అభిప్రాయాలను పంచుకున్నారు.**

**ఈ ఇంటర్వ్యూలో ఆయన తన వ్యక్తిగత జీవితం, రాజకీయ ప్రయాణం, పాకిస్థాన్తో సంబంధాలు, అమెరికాతో సంబంధాలు, భారతీయ సంస్కృతి, ఆర్థిక అభివృద్ధి, సాంకేతికత, యువత, మహిళా శక్తీకరణ, ఆరోగ్యం, విద్య, పర్యావరణం, అంతర్జాతీయ సంబంధాలు వంటి విభిన్న అంశాలపై మాట్లాడారు.**

పాకిస్థాన్తో శాంతి కాంక్షిస్తూ చేసిన ప్రతి ప్రయత్నానూ మోసం,శత్రుత్వంతోనే ఎదుర్కొన్నామని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయాల్సిన బాధ్యత పూర్తిగా ఇస్లామాబాద్ నాయకత్వంపైనే ఉందన్నారు. 2014లో,రెండు దేశాల మధ్య కొత్త అధ్యాయం ప్రారంభించాలనే ఉద్దేశంతో తన ప్రమాణస్వీకారానికి అప్పటి పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్ను ప్రత్యేకంగా ఆహ్వానించినట్లు గుర్తుచేశారు. ప్రస్తుతం పాకిస్థాన్ ప్రజలు కూడా శాంతిని కోరుకుంటున్నారని తాను భావిస్తున్నానన్నారు.



గతంలో సార్క్ దేశాధినేతలను ఆహ్వానించడం ద్వారా శాంతి,సామరస్యంపై భారతదేశం చూపిన కట్టుబాటును వెల్లడించామన్నారు. అయితే, ఆశించిన ఫలితాలు మాత్రం రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలు అమెరికన్ కృత్రిమ మేధ పరిశోధకుడు లెక్స్ ఫ్రిడ్మాన్కు ఇచ్చిన పాడ్కాస్ట్ ఇంటర్వ్యూలో మోడీ వెల్లడించారు

**వ్యక్తిగత జీవితం మరియు రాజకీయ ప్రయాణం :** ప్రధాని మోదీ తన బాల్యం పేదరికంలో గడిచిందని, ఆ సమయంలో ఎదుర్కొన్న అనుభవాలు తన వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దాయని తెలిపారు. తన తండ్రి టీ దుకాణంలో పనిచేసిన అనుభవాలు, పాఠశాలలో సుద్దముక్కలతో బూట్లను మెరిపించుకున్న విషయాలను పంచుకున్నారు. ఈ అనుభవాలు తన జీవితానికి బలమైన పునాదులు అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.



**అమెరికాతో సంబంధాలు:** ప్రధానమంత్రి మోదీ అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్తో తన అనుభవాలను పంచుకున్నారు. ట్రంప్ యొక్క 'అమెరికా ఫస్ట్' విధానాన్ని ప్రశంసిస్తూ, తన స్వీయ విధానం 'ఇండియా ఫస్ట్'తో పోల్చారు. ట్రంప్ ధైర్యసాహసం, స్వతంత్ర నిర్ణయాలు తీసుకునే శైలి, 'అమెరికా ఫస్ట్' స్ఫూర్తి తనను ఆకట్టుకున్నాయని మోదీ తెలిపారు. 2019లో హ్యూస్టన్లో జరిగిన 'హౌడీ, మోదీ' ఈవెంట్లో ట్రంప్ పాల్గొని, భారతీయ సమాజంతో తన అనుబంధాన్ని చాటుకున్నారని గుర్తుచేశారు. ఆ ఈవెంట్లో ట్రంప్ తనతో కలిసి స్టేడియం చుట్టూ తిరిగిన అనుభవాన్ని మోదీ వివరించారు. అంతేకాక, వైట్హౌస్లో ట్రంప్ తనను ప్రోటోకాల్స్ను పక్కనపెట్టి ఆత్మీయంగా స్వాగతించారని, శ్వేతసౌధంలో వ్యక్తిగతంగా పర్యటన చేయించారని మోదీ గుర్తుచేశారు.

**భారత్ విదేశాంగ విధానం:** భారత్ ఎల్లప్పుడూ శాంతి, సామరస్యానికి కట్టుబడి ఉందని, ప్రపంచానికి స్పష్టమైన సందేశాన్ని పంపిందని మోదీ వివరించారు. తన మొదటి పదవీకాలంలో సార్క్ దేశాధినేతలను ఆహ్వానించడం ద్వారా దౌత్యపరమైన ప్రయత్నాలు చేశామని, కానీ ఆశించిన ఫలితాలు రాలేదని ఆయన అన్నారు. ఇది భారతదేశ విదేశాంగ విధానం ఎంత స్పష్టంగా, నమ్మకంగా ఉందో చెప్పడానికి నిదర్శనమని మోదీ పేర్కొన్నారు.

**భారతీయ సంస్కృతి:** భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై మాట్లాడుతూ, భారతీయ సంస్కృతి ప్రపంచానికి శాంతి, సహన, సహజీవనం వంటి విలువలను అందించిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ విలువలు ప్రపంచ శాంతికి కీలకమని ఆయన నొక్కి చెప్పారు.

**ఆర్థిక అభివృద్ధి:** భారత ఆర్థిక అభివృద్ధి గురించి మాట్లాడుతూ, ప్రభుత్వ విధానాలు, సంస్కరణలు దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేశాయని ప్రధాని మోదీ తెలిపారు. స్టార్టప్లు, మేక్ ఇన్ ఇండియా వంటి కార్యక్రమాలు యువతకు అవకాశాలను సృష్టించాయని ఆయన వివరించారు.

**సాంకేతికత:** సాంకేతికతపై మాట్లాడుతూ, డిజిటల్ ఇండియా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్ వంటి రంగాల్లో భారత్ ప్రగతి సాధించిందని ప్రధాని మోదీ తెలిపారు. సాంకేతికత ప్రజల జీవితాలను సులభతరం చేస్తుందని, ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేస్తుందని ఆయన పేర్కొన్నారు.

**యువత:** భారత యువతపై ప్రధాని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. యువత దేశ భవిష్యత్తును నిర్మించడంలో కీలక పాత్ర పోషిస్తుందని, వారి సృజనాత్మ కత, శక్తి దేశ అభివృద్ధికి ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు.

**మహిళా శక్తీకరణ:** మహిళా శక్తీకరణపై ప్రధాని మోదీ మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వస్తున్నారని, ప్రభుత్వ విధానాలు మహిళా శక్తీకరణకు సహకరిస్తున్నాయని పేర్కొన్నారు. మహిళా శక్తీకరణ దేశ అభివృద్ధికి కీలకమని ఆయన నొక్కి చెప్పారు.

**ఆరోగ్యం:** ఆరోగ్య రంగంలో ప్రభుత్వ చర్యలను ప్రధాని మోదీ వివరించారు. ఆయుష్మాన్ భారత్, స్వచ్ఛ భారత్ వంటి కార్యక్రమాలు ప్రజల ఆరోగ్యాన్ని మెరుగు పరచడంలో సహకరించా యని ఆయన తెలిపారు.



**విద్య:** విద్య రంగంలో సంస్కర ణలు, నూతన విద్యా విధానం (ఎన్ ఈ పి ) గురించి ప్రధాని మోదీ వివరించారు. ఈ విధానం విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించడంలో సహకరిస్తుందని ఆయన తెలిపారు.

**పర్యావరణం:** పర్యావరణ పరిరక్షణపై ప్రధాని మోదీ మాట్లాడుతూ, భారత్ పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉందని, పునరుత్పాదక శక్తి, సౌర శక్తి వంటి రంగాల్లో ప్రగతి సాధించిందని తెలిపారు.



**భారత భవిష్యత్తు దిశ:** భారతదేశం గౌతమ బుద్ధుడు, మహాత్మా గాంధీ వంటి శాంతి దూతల పుట్టినిల్లు అని, అందువల్ల భారత శాంతి సందేశం ప్రపంచమంతటా ప్రతిధ్వనిస్తోందని మోదీ పేర్కొన్నారు. భారత సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వం ప్రపంచానికి మార్గదర్శకంగా నిలుస్తోందని చెప్పారు. తన బలం 140 కోట్ల భారతీ-యులు, వారి సంస్కృతి, వారసత్వం అని మోదీ స్పష్టం చేశారు. ప్రపంచ దేశాధినేతలతో కరచాలనం చేస్తున్నప్పుడు, ఆ ఘనత తనకే కాకుండా 140 కోట్ల భారతీయులకే చెందుతుందని అన్నారు. ఇప్పుడు నరేంద్ర మోదితో లెక్స్ ఫ్రిడ్మన్ చేసిన ఇంటర్వ్యూకు ప్రపంచవ్యాప్తంగా విశేష గౌరవం లభించడం వల్ల, భారతదేశ గౌరవాన్ని అంతర్జాతీయ వేదికలపై మరింత పెంచే అవకాశం ఉంది. భారతదేశం అంతర్జాతీయ వేదికలో ఎలా ఎదుగుతోంది, భవిష్యత్తు లక్ష్యాలు ఏమిటో ప్రపంచానికి తెలియజేయడానికి కూడా ఇది ఒక గొప్ప అవకాశం.


**లెక్స్ ఫ్రిడ్మన్ ఎవరు? :** లెక్స్ ఫ్రిడ్మన్ ఒక ప్రసిద్ధ అమెరికన్ కంప్యూటర్ శాస్త్రవేత్త, కృత్రిమ మేధ(ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) పై పరిశోధనలు చేస్తున్నారు.లెక్స్ ఫ్రిడ్మన్ 1986లో సోవియట్ యూనియన్లో జన్మించారు. చిన్న వయస్సులోనే ఆయన కుటుంబంతో కలిసి అమెరికాకు వలస వెళ్లారు. ఆయన విద్యా జీవితమంతా గణితశాస్త్రం, కంప్యూటర్ సైన్స్, మరియు కృత్రిమ మేధ కేంద్రంగానే సాగింది. ఫ్రిడ్మన్ పెన్సిల్వేనియా విశ్వవిద్యాలయంలో విద్యను అభ్యసించి, ఎం ఐ టి లో తన పరిశోధన కొనసాగించారు.ఆయన చేసిన ఇంటర్వ్యూలకు ప్రపంచ స్థాయి గుర్తింపు వచ్చింది. ముఖ్యంగా సాంకేతికత, విజ్ఞానం, తత్త్వశాస్త్రం, రాజకీయాలు, మరియు మానవజీవిత అంశాలకు సంబంధించిన నాయకులతో ఆయన ఇంటర్ వ్యూలు చేసారు. ఫ్రిడ్మన్ చర్చలు చాలా ఆలోచనాత్మకంగా, లోతైన ప్రశ్నలతో నడుస్తాయి. ఆయన తన ఇంటర్వ్యూలను కేవలం ఒక సాధారణ ప్రశ్నోత్త రాలుగా కాకుండా, మానవ జీవితాన్ని, సాంకేతికతను, రాజకీయాలను, మరియు తత్త్వ శాస్త్రాన్ని అవగాహన చేసుకునే ప్రయత్నంగా తీసుకుంటారుబీఅందుకే అ య ౦ న అంతర్జాతీయ స్థాయి నాయకులను కూడా ఇంటర్ వ్యూ చేసే స్థాయికి ఎదగగలిగారు.

ఇ లాన్ మస్క్ , మార్క్ జుకర్బర్గ్, వ్లాదిమిర్ పుటిన్, జోర్డాన్ పీటర్సన్,ఇప్పుడు నరేంద్ర మోది లాంటి ప్రమ-ుఖులతో ఆయన చేసిన ఇంటర్వ్యూల ద్వారా ఆయనకు ప్రపంచస్థాయి గుర్తింపు వచ్చింది.

**తేజస్వి**
**హైదరాబాద్**


## పాకిస్థాన్తో సంబంధాలు
# శాంతి ప్రయత్నాలు

ఉగ్రవాదం అనేది కేవలం భారతదేశ సమస్య మాత్రమే కాకుండా, యావత్ ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న సమస్య అని మోదీ పేర్కొన్నారు. ప్రధాన ఉగ్రవాద దాడుల్లో పాకిస్థాన్ ప్రమేయం ఉందని, ఒసామా బిన్ లాడెన్ను పాకిస్థాన్లో మట్టుబెట్టిన సందర్భాన్ని ప్రస్తావించారు. ఉగ్రవాదానికి స్వదేశంలో ఆశ్రయం ఇవ్వడం, ప్రోత్సహించడం పాకిస్థాన్ మానుకోవాలని హితవు పలికారు. భారత్తో పాకిస్థాన్ ప్రచ్ఛన్న యుద్ధం చేస్తోందని, టెర్రరిజాన్ని ఇండియాకు ఎగుమతి చేస్తోందని తప్పుపట్టారు. పాకిస్థాన్తో శాంతి కోసం భారత్ ప్రతి సారి ప్రయత్నించినప్పుడల్లా, ద్రోహం, శత్రుత్వమే ఎదురైందని ప్రధాని మోదీ తెలిపారు. 2014లో తన ప్రమాణ స్వీకారానికి పాకిస్థాన్ ప్రధాని నవాజ్ షరీఫ్ను ఆహ్వానించడం ద్వారా శాంతి ప్రయత్నాలు ప్రారంభించామని, కానీ ఆశించిన ఫలితాలు రాలేదని పేర్కొన్నారు. పాకిస్థాన్ ప్రజలు కూడా శాంతిని కోరుకుంటున్నారని, కానీ వారి నాయకత్వం ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడం వల్ల సమస్యలు ఎదురవుతున్నాయని బీఇస్లామాబాద్ నాయకత్వం ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపర్చడంలో కీలకమని, వారు శాంతి మార్గాన్ని ఎంచుకుంటారని ఆశిస్తున్నట్లు ప్రధాని మోదీ పేర్కొన్నారు.




## ఆర్ఎస్ఎస్తో అనుబంధం

ఆర్ ఎస్ ఎస్తో తన అనుబంధం, అక్కడ నేర్చుకున్న విలువలే తన సైద్ధాం తిక పునాదులని మోదీ స్పష్టం చేశారు. దేశం కన్నా మిన్న ఏదీ లేదని, సమాజ సేవే దైవ సేవ అని ఆర్ఎస్ఎస్ నుంచి తాను నేర్చుకున్నానని, ఆర్ఎస్ఎస్ తమ సభ్యులందరికీ దేశం పట్ల, ప్రజల పట్ల అలాంటి బలమైన భావాలను పాదుకొల్పుతుందని చెప్పారు. దేశ సేవలో ఆర్ఎస్ఎస్ కంట్రిబ్యూషన్ ఎంతో ఉందని, విద్యాపరంగా "విద్యాభారతి" పేరుతో దేశవ్యాప్తంగా 70,000 పాఠశాలలు నడుపుతోందని, 30 లక్షల మందికి పైగా విద్యార్థులకు విద్యాబోధన చేస్తోందని చెప్పారు. ఆర్ఎస్-ఎస్ కంటే అతిపెద్ద స్వయంసేవక్ సంఘ్ ప్రపంచంలోనే లేదని ప్రశంసించారు. ఆర్ఎస్ఎస్ జర్నీ 100 ఏళ్లకు చేరుకుందని చెప్పారు.



## ఉగ్రవాదంపై భారత్ వైఖరి



ఉగ్రవాదం అనేది ఇండియా సమస్య మాత్రమే కాదని, యావత్ ప్రపంచాన్ని పట్టి పీడిస్తు్న్న సమస్య అని ప్రధాని మోదీ ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ప్రధాన ఉగ్రవాద దాడుల్లో పాక్ ప్రమేయం కూడా తరచు ముడిపడి కనిపిస్తుందని ఒసామాబిన్ లాడెన్ను పాక్లో మట్టుబెట్టిన సందర్భాన్ని ప్రస్తావిస్తూ అన్నారు. టెర్రరిజంతో ఎవ్వరికీ ప్రయోజనం ఉండదని ఇండియా తరచు హెచ్చరిస్తూనే ఉందని, కానీ పాకిస్థాన్ మద్దతు పలుకుతూనే ఉందని అన్నారు. స్టేట్-స్పాన్సర్డ్ టెర్రరిజం అనేది ఇతర దేశాలకు హాని చేయడంతో పాటు సొంత ప్రజానీకం, దేశ భవిష్యత్తును కూడా నాశనం చేస్తుందని చెప్పారు. ఉగ్రవాదానికి స్వదేశంలో ఆశ్రయం ఇవ్వడం, ప్రోత్సహించడం పాక్ మానుకోవాలని హితవు పలికారు. భారత్తో పాక్ ప్రచ్ఛన్న యుద్ధం చేస్తోందని, టెర్రరిజాన్ని ఇండియాకు ఎగుమతి చేస్తోందని తప్పుపట్టారు.

సూర్య
విజయవాడ
మంగళవారం
18 మార్చి 2025
8

suryachitramagazine@gmail.com

సూర్య సినిమా

# తెలుగు రాష్ట్రాల్లో 'L2Eఎంపురాన్'

ఎన్నో సూపర్ డూపర్ చిత్రాలను తెలుగు ప్రేక్షకులకు అందించిన ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ ఇప్పుడు మరో క్రేజీ ప్రాజెక్ట్‌ను తెలుగు ప్రేక్షకులకు అందించనుంది. ఆ చిత్రమే 'L2E ఎంపురాన్'. మలయాళ సూపర్‌స్టార్, కంప్లీట్ యాక్టర్ మోహన్ లాల్ హీరోగా పృథ్వీరాజ్ సుకుమార్ తెరకెక్కించిన లూసిఫర్‌కు సీక్వెల్‌గా L2E ఎంపురాన్'ను రూపొందించిన సంగతి తెలిసిందే. ఈ చిత్రాన్ని మార్చి 27న రిలీజ్ చేయబోతోన్నారు. మురళి గోపి అందించిన ఈ కథను లైకా ప్రొడక్షన్స్, ఆశీర్వాద్ సినిమాస్, శ్రీ గోకులం మూవీస్ బ్యానర్లపై సుబాస్కరన్, ఆంటోనీ పెరుంబవూర్, గోకులం గోపాలన్ నిర్మించారు. మలయాళం, తమిళం, తెలుగు, హిందీ, కన్నడ భాషల్లో ఈ చిత్రాన్ని మార్చి 27న గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతోన్నారు. ఈ హై ఆక్టేన్, స్టైలీష్ యాక్షన్ ఎంటర్టైనర్ కోసం అభిమానులంతా ఎంతో ఆసక్తితో ఎదురుచూస్తున్న సంగతి తెలిసిందే. కాగా.. తెలుగు రాష్ట్రాల్లో ఈ చిత్రాన్ని శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ విడుదల చేస్తుండటం విశేషం. మోహన్ లాల్ ఖురేషి–అబ్రామ్ అలియా స్టీఫెన్ నెడుంపల్లిగా మ–రోసారి మాస్ అవతార్‌లో మెప్పించబోతున్నారు.



# మార్చి 19న మహాదేవ శాస్త్రి పరిచయ గీతం

డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' నుంచి థర్డ్ సింగిల్ అప్డేట్ వచ్చింది. "మహాదేవ శాస్త్రి పరిచయ గీతాన్ని మార్చి 19న డాక్టర్ ఎం. మోహన్ బాబు గారి పుట్టినరోజు వేడుకల్లో భాగంగా ఆవిష్కరించనున్నారు. మోహన్ బాబు గారు ఈ చిత్రాన్ని భారీ ఎత్తున నిర్మించడమే కాకుండా మహాదేవ శాస్త్రి పాత్రను కూడా పోషించారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా ఈ పాటను విడుదల చేయనున్నారు. డాక్టర్ ఎం. మోహన్ బాబుతో పాటుగా ఈ చిత్రంలో విష్ణు మంచు, ప్రీతి ముకుందన్, అక్షయ్ కుమార్, ప్రభాస్, మోహన్ లాల్, ముఖేష్ రిషి, కాజల్ అగర్వాల్ వంటి వారు ముఖ్య పాత్రలను పోషించారు. ప్రఖ్యాత సంగీత దర్శకుడు మిస్టర్ స్టీఫెన్ దేవస్సీ స్వరపరిచిన పాటలు ఇప్పటికే శ్రోతలను అలరించాయి. ఇక ఇప్పుడు మూడో పాటగా మహ దేవ శాస్త్రి పరిచయ గీతాన్ని విడుదల చేయనున్నారు.



# అర్జున్ S/O వైజయంతి
## 20 ఏళ్ల గుర్తుండిపోయే సినిమా

నందమూరి కళ్యాణ్ రామ్ మోస్ట్ ఎవైటెడ్ యాక్షన్ ఫ్యామిలీ డ్రామా 'అర్జున్ %వా/రా% వైజయంతి' ఫస్ట్ లుక్ పోస్టర్, ప్రీ–టీజర్ తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. విజయశాంతి ఈ చిత్రంలో పవర్ ఫుల్ పాత్రని పోషిస్తున్నారు. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించిన అర్జున్ %వా/రా% వైజయంతి' ని అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్లపై అశోక్ వర్ధన్ ముప్పా సునీల్ బలుసు నిర్మించారు. ఈ చిత్ర టీజర్ ని మేకర్స్



లాంచ్ చేశారు. ఐపీఎస్ ఆఫీసర్ విజయశాంతి విధి నిర్వహణలో నేరస్థులపై కాల్పులు జరపడంతో టీజర్ ప్రారంభమవుతుంది. చావుకి ఎదురెళ్ళిన ప్రతిసారి ఆమెకు కొడుకు అర్జున్ ముఖం గుర్తుకు వస్తుంది. వైజాగ్‌లో నేరస్థులని నియంత్రించడంలో పోలీసులు, కోర్టులు రెండూ విఫలమైనప్పుడు, అర్జున్ పరిస్థితని తన చేతుల్లోకి తీసుకుంటాడు. చట్టాన్ని ధిక్కరించే ఎవరినీ శిక్షించకుండా ఉండనివ్వనని విజయశాంతి చెప్పడం, అర్జున్ అమ్మకు బర్త్ డే విషెష్ చెప్పడంతో టీజర్ ఎండ్ అవ్వడం చాలా ఇంట్రస్టింగ్ గా వుంది. అర్జున్ %వా/రా% వైజయంతిలో దర్శకుడు ప్రదీప్ చిలుకూరి యాక్షన్, డ్రామా, భావోద్వేగాలను అద్భుతంగా బ్లెండ్ చేశాడు. మదర్ డ్యూటీ, కొడుకు కోపం, మంచి, చెడుల మధ్య ఒక ఎపిక్ స్టోరీగా ప్రెజంట్ చేశాడు. నందమూరి కళ్యాణ్ రామ్ ఇప్పటివరకు తన మోస్ట్ ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్ ఆంధించాడు. అద్భుతమైన యాక్షన్ సన్నివేశాలతో అదరగొట్టాడు. విజయశాంతి కంబ్యాక్ గొప్పగా వుంది. ఆమె తన పాత్ర ఇంటెన్స్ ను, తల్లి యొక్క లోతైన భావోద్వేగాన్ని అద్భుతంగా తెరపైకి తీసుకోచ్చారు. వారి కెమిస్ట్రీ నెరేటివ్ కి డెప్త్ అండ్ ఇంపాక్ట్ ని యాడ్ చేస్తోంది.

# 12A రైల్వే కాలనీ స్పైన్ చిల్లింగ్ టైటిల్ టీజర్

అల్లరి నరేష్ బోల్డ్ అండ్ యూనిక్ ప్రాజెక్ట్స్ తో అలరిస్తున్నారు. తన అప్ కమింగ్ ప్రాజెక్ట్ మరొక ఎక్సయిటింగ్ డిఫరెంట్ మూవీ అవుతుందని హామీ ఇస్తుంది. పొలిమేర, పొలిమేర 2 చిత్రాలతో పాపులరైన డాక్టర్ అనిల్ విశ్వనాథ్, ఈ ప్రతిష్టాత్మక వెంచర్‌కు కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్ అందించడంతో పాటు షోరన్నర్ గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రాన్ని ప్రఖ్యాత నిర్మాణ సంస్థ శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్ పై శ్రీనివాసా చిట్టూరి నిర్మించారు. పవన్ కుమార్ ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ నాని కాసరగడ్డ దర్శకత్వంతో పాటు ఎడిటింగ్‌ని నిర్వహిస్తారు. ఈ సినిమా టైటిల్‌ను ఒక స్పైన్ చిల్లింగ్ టీజర్ ద్వారా రిలీజ్ చేశారు. ఈ చిత్రానికి 12Aరైల్వే కాలనీ అని ఇంట్రస్టింగ్ టైటిల్ పెట్టారు, టీజర్ సినిమా కథను గ్లింప్స్ లా ప్రజెంట్ చేసింది. అల్లరి నరేష్ ఒక కిటికీ దగ్గర నిలబడి, ఆలోచనలో, ధ్యాన ముద్రలో కనిపించడంతో టీజర్ బిగెన్ అవుతుంది. వైవా హర్ష వాయిస్ ఓవర్‌లో కొంతమందికి మాత్రమే ఆత్మలు ఎందుకు కనిపిస్తాయో, రాబోయే అతీంద్రియ అంశాలను ఎందుకు సూచిస్తుందో ప్రశ్నిస్తుంది. టీజర్ వింతైన, కలవరపెట్టే సంఘటనలు ఎక్సయిటింగ్ గా వున్నాయి, ప్రతి పాత్ర కూడా అనుమానాస్పదంగా వుంది. అల్లరి నరేష్ పాత్ర ఒకరిని షూట్ చేసి నవ్వడం ప్రేక్షకులను ఆ పాత్ర గురించి మరింత తెలుసుకోవాలనే ఆసక్తిని కలిగించేలా వుంది.



# మా టుక్ టుక్ చూసి ఎంజాయ్ చేస్తారు – దర్శకుడు సుప్రీత్ కృష్ణ

ఫాంటసీ, మ్యాజికల్ అంశాలతో ఓ వైవిధ్యమైన కాన్సెప్ట్‌తో, ఫ్రెష్ కంటెంట్‌తో రాబోతున్న చిత్రం 'టుక్ టుక్'. హర్ష రోషన్, కార్తికేయ దేవ్, స్టీవెన్ మధు,సాన్వీ మేఘన, నిహాల్ కోధాటి ముఖ్యతారలుగా రూపొందుతున్న ఈ చిత్రానికి సి.సుప్రీత్ కృష్ణ దర్శకుడు. చిత్రవాహిని మరియు ఆర్ వై జి సినిమాస్ పతాకంపై రాహుల్ రెడ్డి, లోక్కు శ్రీ వరుణ్, శ్రీరాముల రెడ్డిలు ఈచిత్రాన్ని నిర్మించారు. మార్చి 21న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కాబోతుంది. ఈ సందర్భంగా దర్శకుడు సోమవారం సుప్రీత్ కృష్ణ పాత్రికేయులతో ముచ్చటించారు. ఆ విశేషాలివి.



ఈ సినిమా ద్వారా ఏం చెప్పాలనుకుంటున్నారు.
ఓ క్రికెట్ యాడ్‌లో ఓ వెహికల్ చూసినప్పుడు కలిగిన ఆలోచన ఇది. వెహికల్‌కు లైఫ్ ఉంటే ఎలా ఉంటుంది? అనే ఆలోచన నుంచి వచ్చిన కథ ఇది. ఈ అంశానికి కమర్షియల్ ప్యాకేజీని కలిపి చేసిన చిత్రం టుక్ టుక్. పిల్లల దగ్గరికి టుక్‌టుక్ ఎలా వచ్చింది? ఈ వెహికల్ వెనుక కథ ఏమిటి అనేది ఆసక్తి కరంగా చెప్పాం. ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు ఎమోషన్ కూడా ఉంటుంది.
ఆర్టిస్టుల ఎంపిక ఎలా జరిగింది?
సినిమాలో ముగ్గురు టీనేజ్‌అబ్బాయిలు అవసరం అందుకే హర్ష, కార్తికేయ, మధును తీసుకున్నాను. అడిషన్ చేసి తీసుకున్నాను. వర్క్ షాప్స్ జరిపి చిత్రీకరణ చేశాం.
అసలు ఈ కథాంశం ఏమిటి?
చిత్తూరు నేపథ్యంలో 90 నుండి 20వ దశకంలో జరిగే స్టోరీ. టుక్ టుక్ టైటిల్ వెనుక కూడా ఓ కథ ఉంది. సౌండ్‌ని టైటిల్‌గా పెట్టాలని పెట్టాం. మూవీ చూస్తే తెలుస్తుంది. దీనికి టైటిల్ ఎందుకు పెట్టారు అనే దానికి ఓ అర్థం వుంటుంది. నా నేటివిటి చిత్తూరు నేపథ్యం కావడం నాకు ఈ సినిమాకు ప్లస్ అయ్యింది.
ఈ సినిమాలో వెహికల్ పాత్రను ఎలా డిజైన్ చేశారు.
గతం, వర్తమానం, భవిష్యత్ అన్ని తెలిసిన స్కూటర్. మనం ఏదైనా ప్రశ్న అడిగితే దానికి తనదైన శైలిలో సమాధానం చెబుతుంది. ట్రైలర్‌లో చూసినట్టుగానే చిన్న హ్యూమర్ కోసం ఆ వెహికల్ ఉంటుంది. కానీ ఆ వెహికల్ వెనుక మంచి ఎమోషన్ ఉంటుంది.

# ఆది కెరీర్‌ను 'షణ్ముఖ' మలుపు తిప్పాలని కోరుకుంటున్నాను: రఘు నందన్ రావు

ఆది సాయికుమార్, అవికాగోర్ జంటగా నటిస్తున్న డివోషనల్ థ్రిల్లర్ 'షణ్ముఖ' . ఈ చిత్రానికి షణ్ముగం సాప్పని దర్శకుడు. శాసనసభ అనే పాన్ ఇండియా చిత్రంతో అందరికి సుపరిచితమైన సంస్థ సాప్‌బ్రో ప్రొడక్షన్స్ సంస్థ తమ ద్వితీయ చిత్రంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తుంది. సాప్పని బ్రదర్స్ సమర్పణలో తులసీరామ్ సాప్పని, షణ్ముగం సాప్పని, రమేష్ యాదవ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సన్సేషనల్ సంగీత దర్శకుడు రవి బసూర్ ఈ చిత్రానికి



సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని మార్చి 21న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నారు. కాగా ఈ చిత్రం ప్రీరిలీజ్ వేడుక హైదరాబాద్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యి ఆమన మట్లాడుతూ " షణ్ముఖ ఈ టైటిల్‌లోనే ఎంతో పత్యేకత ఉంది. ఆది కెరీర్‌కు మలుపు తిప్పే సినిమాలా ఉండాలని కోరుకుంటున్నాను. గొప్ప నటుడు సాయికుమార్ వారసుడిగా ఆదికి మంచి పేరు ఉంది. ఈ సినిమాలోని నటీనటులకు, సాంకేతిక నిపుణులకు అందరికి మంచి పేరు తీసుకరావాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను. షణ్ముఖ టైటిల్‌కు తగ్గట్టుగా దర్శకుడు షణ్ముగం ఈ చిత్రం విషయంలో మల్టీ టాలెంటెడ్‌ను చూపించాడు. తప్పకుండా ఈ చిత్రం అందరికి విజయాన్ని అందిస్తుందని నమ్ముతున్నాను' అన్నారు.

# ఏప్రిల్ 18న 'సారంగపాణి జాతకం'

శ్రీదేవి మూవీస్ అధినేత శివలెంక కృష్ణప్రసాద్, దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటిలది సూపర్ హిట్ కాంబినేషన్. 'జెంటిల్‌మన్', 'సమ్మోహనం' విజయాల తర్వాత వాళ్లిద్దరి కలయికలో రూపొందుతున్న మూడో చిత్రం 'సారంగపాణి జాతకం'. ఇందులో ప్రియదర్శి హీరోగా నటించారు. వేసవిలో థియేటర్లలో వినోదాలు పంచేందుకు ఈ సినిమా సిద్ధమైంది. ఏప్రిల్ 18న ఈ సినిమాను విడుదల చేయనున్నారు. 'సారంగపాణి జాతకం'లో ప్రియదర్శి సరసన తెలుగమ్మాయి రూప కొడువాయూర్ కథానాయికగా నటించారు. ఇటీవల ఈ సినిమా నుంచి విడుదలైన టైటిల్ సాంగ్ 'సారంగో సారంగా', 'సంచారి సంచారీ' పాటలు ట్రెండ్ అవుతుండగా, టీజర్ లోని మాటలు, హాస్య సన్నివేశాలు అందరి దృష్టిని ఆకర్షించాయి. 'సారంగపాణి జాతకం' గురించి నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ మాట్లాడుతూ... "ఫస్ట్ కాపీతో సహా 'సారంగపాణి జాతకం' సినిమా రెడీ అయ్యింది. త్వరలో సెన్సార్ పూర్తి చేస్తాం. ఏప్రిల్ 18న థియేటర్ల లోకి సినిమాను తీసుకొస్తున్నాం. వేసవిలో హాయిగా కుటుంబ సమేతంగా ఎంజాయ్ చేసే చిత్రమిది అని అన్నారు.



# ఏప్రిల్ 4న లైఫ్ (లవ్ యువర్ ఫాదర్)!

దివంగత లెజెండరీ సింగర్ ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం తనయుడు సింగర్ ఎస్.పి. చరణ్ చాలా ఏళ్ళ తర్వాత 'లైఫ్' (లవ్ యువర్ ఫాదర్) అనే సినిమాతో మళ్ళీ రీ ఎంట్రీ ఇస్తున్నారు. మనీషా ఆర్ట్స్, అన్నపరెడ్డి స్టూడియోస్ బ్యానర్స్ పై కిషోర్ రాఠీ, మహేష్ రాఠీ, రామస్వామి రెడ్డి నిర్మాతలుగా పవన్ కేతరాజు దర్శకత్వంలో ఈ లైఫ్ (లవ్ యువర్ ఫాదర్) సినిమా రాబోతుంది. శ్రీహర్ష, కషిక కపూర్ జంటగా %వ్రా% చరణ్, నవాబ్ షా, ప్రవీణ్, భద్రం, రఘుబాబు, షకలక శంకర్, రియా.. వంటి నటీ నటులు ఈ సినిమాలో ముఖ్య పాత్రలు పోషిం చారు. ఇక ఈ సినిమాకు సీనియర్ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ మెలోడీ బ్రహ్మ మణిశర్మ సంగీతం అందించారు. తాజాగా ఈ సినిమా ఫస్ట్ కాపీ వచ్చింది. ఆ కాపీని చూసి సంతోషిం చిన మూవీ టీం మీడియాతో మాట్లా డారు. నిర్మాత అన్నపరెడ్డి రామస్వామి రెడ్డి మాట్లాడుతూ.. "సినిమా చాలా బాగా వచ్చింది. సినిమాలో ఎక్కువ భాగం కాశీలోనే షూట్ చేసాం. ఈ సినిమాలో దైవత్వంతో పాటు తండ్రి కొడుకుల మధ్య ఉన్న బంధాన్ని కూడా చాలా బాగా చూపించబోతున్నాం. ఫస్ట్ కాపీ చూశాక %==% చాలా అద్భుతంగా అనిపించింది. సినిమాపై మా నమ్మకం ఇంకా పెరిగింది. వెంటనే మణి శర్మ గారిని సత్కరించడానికి వెళ్ళాం. %==% బాగా కుదిరినందుకు ఆయన కూడా చాలా సంతోషించారు. ఇక ఈ సినిమాను ఏప్రిల్ 4న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నాం. ఈ నెల 27న ప్రీ రిలీజ్ ఈవెంట్ జరుపుతాం" అని తెలిపారు.




# "కపుల్ ఫ్రెండ్లీ" షూటింగ్ కంప్లీట్

సంతోష్ శోభన్ హీరోగా నటిస్తున్న సినిమా "కపుల్ ఫ్రెండ్లీ". ఈ చిత్రంలో మానస వారణాసి హీరోయిన్ గా నటిస్తోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ ఈ చిత్రాన్ని తెలుగు, తమిళ భాషల్లో గ్రాండ్ గా నిర్మిస్తోంది. అజయ్ కుమార్ రాజు.పి కో ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రానికి అశ్విన్ చంద్రశేఖర్ దర్శకత్వం వహిస్తున్నారు. మ్యూజికల్ రొమాంటిక్ లవ్ స్టోరీ మూవీ గా



తెరకెక్కుతున్న "కపుల్ ఫ్రెండ్లీ" సినిమా తాజాగా షూటింగ్ పూర్తి చేసుకుంది. "కపుల్ ఫ్రెండ్లీ" సినిమా టైటిల్ కొత్తగా ఉండి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది. ఇప్పటికే రిలీజ్ చేసిన ఈ సినిమా వీడియో గ్లింప్స్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా ఆడియెన్స్ కు ఒక సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పిరియన్స్ ఇవ్వనుంది.

# గోవిందా స్టైల్లో సల్మాన్



బాలీవుడ్‌కా భాయ్ సల్మాన్‌ఖాన్ స్టైలే వేరప్పా. ఎప్పుడూ అభిమానుల గుండెల్లో ఐకాన్‌గా నిలుస్తాడు. స్పార్క్ ఉన్న సూట్లు, స్టైలిష్ క్యాజువల్స్.. ఇతర డిజైనర్ దుస్తుల్లో ప్రతిసారీ సిగ్నేచర్ స్టైల్ తో ఆకట్టుకుంటాడు. అతడి ఛామింగ్ లుక్స్ కి ప్రత్యేకించి ఫాలోయింగ్ ఉంది. కానీ ఎందుకో ఒక్కసారిగా వింతగా మారాడు. అందరిలో అనుమానాలు రేకెత్తించాడు. తాజాగా ఓవర్ ది టాప్ లుక్ తో అభిమానులను దిగ్భ్రాంతికి గురిచేసాడు. కొందరు అతడిని గోవిందాలా మారాడేమిటీ? అని కామెడీలు చేస్తున్నారు. సల్మాన్ కూడా రణ్ వీర్ లా ట్రై చేయాలనుకున్నాడా? కానీ ఇది ఇంకేదో అయింది.. పూర్తిగా తేడా కొట్టింది! అని కొందరు నెటిజనులు కామెంట్లు చేస్తున్నారు. సల్మాన్ ముంబై లోని ఓ డబ్బింగ్ స్టూడియో వెలుపల కనిపించినప్పుడు ఇలా బోల్డ్ డ్రెస్ లో కనిపించాడు. అతడి కొత్త రూపం నిజానికి ఫ్యాషన్ ఔత్సాహికులలో ఉత్సాహం పెంచింది. కానీ ప్రతిసారీ జెంటిల్ మేన్ శైలితో ట్రెండ్ సెట్టింగ్ సెలక్షన్స్ తో అలరించే సల్మాన్, లూయిస్ విట్టన్ మోనోగ్రామ్ జాకెట్ ప్రింటెడ్ దుస్తుల్లో వింతగా కనిపించాడు.

# 'పాంచ్ మినార్' నుంచి మిడిల్ క్లాస్ ఆంథమ్ సాంగ్

యంగ్ ట్యాలెంటెడ్ రాజ్ తరుణ్ హీరోగా రామ్ కడుముల దర్శకత్వంలో రూపొందిన క్రైమ్ కామెడీ ఎంటర్ టైనర్ 'పాంచ్ మినార్'. గోవింద రాజు ప్రజెంట్ చేస్తున్న ఈ చిత్రాన్ని కనెక్ట్ మూవీస్ ఎల్ఎల్‌పి బ్యానర్ పై మాధవి, ఎమ్.ఎస్.ఎమ్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన ఫస్ట్ లుక్ మంచి రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ సినిమా ఫస్ట్ సింగిల్ మిడిల్ క్లాస్ ఆంథమ్ 'ఏం బతుకురా నాది' సాంగ్ రిలీజ్ చేసి మ్యూజిక్ ప్రమోషన్స్ స్టార్ట్ చేశారు. స్టార్ కంపోజర్ శేఖర్ చంద్ర ఈ సాంగ్ ని క్యాచి ట్యూన్ గా కంపోజ్ చేశారు. దినేష్ రుద్ర ఈ పాటని పాడిన స్టయిల్ ఎట్రాక్టివ్ గా వుంది. హీరో క్యారెక్టర్ ని ప్రజెంట్ చేస్తూ అనంత్ శ్రీరామ్ రాసిన లిరిక్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సాంగ్ లో రాజ్ తరుణ్ డ్యాన్స్ మూమెంట్స్ ఆకట్టుకున్నాయి. అందరినీ కనెక్ట్ అయిన ఈ సాంగ్ ఇన్స్టంట్ హిట్ గా నిలిచింది. ఈ చిత్రంలో రాశి సింగ్ హీరోయిన్ గా నటిస్తున్నారు. అజయ్ ఘోష్, బ్రహ్మాజీ, శ్రీనివాస్ రెడ్డి, నితిన్ ప్రసన్న, రవి వర్మ కీలక పాత్రలు పోషిస్తున్నారు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185, SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185, SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185, SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044